# నేటిధాత్రి TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం

Wednesday 25-5-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 45 Rs 6.00








# Cracks In Megastar Chiranjeevi Family



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERBAD,NETIDHATHRI:

How did Chiranjeevi raise to this Mega Star level? Only personal effort caused for his present stage or was there any role of Allu Ramalingaiah in his success story? Since three decades this question still has been taking place in the discussions among cine personalities. Now Nagababu raised another interesting question. Who is the main cause for the growth of Allu Arjun as top hero? Is Chiranjeevi or Allu Aravind? While speaking in a Youtube channel Nagababau revealed that Chiranjeevi is the main cause for the elevation of Allu Arjun. Is it real that Allu Arjun has no talent to raise this level? Is it true that main cause for his rise is the film sacrificed by Ramcharan? Is it fact that Ramcharan left the Arya film in which he had to act as hero? Now the comments made by Nagababu in Youtube channel, causing lot of problems among Chiru family. There serious discussions are going on in cine industry. In previous Parliament Elections a friend of Allu Arjun contested and requested Arjun to participate in the campaign. Allu Ajurn gave him word and as per the given assurance he participated in the campaign in favour of his friend. That friend in the fray was the candidate of YSRCP. This caused to raise anger in Nagababu who posted in 'X' expressing his dissatisfaction using the words 'our person' and 'other person'. This post created serious repercussions. Here we must recognise one point. Allu Arjun made campaign in favour of only one leader that to his friend. When Chiranjeevi founded 'prajarajyam party' Allu Arjun stood in support of Chiranjeevi and in previous elections he also worked in favour of Pavan Kalyan. This time also Allu Arjun extended his full support to Janasena party but he did not participated in campaign. Whatever the reasons may be, they are not essential for the people. Not campaigning in favour of Janasena party now became issue due to Nagababu post. He also raised one point that without Chiranjeevi, it is not possible for Allu Arjun to become an actor. This created flutter in the Chiru family and created a situation of creating distance in between the families of of Chiru and Allu Aravind. Like this creating controversies is became a habit for Chiru family and finally they push their allegations against media is only cause for such controversies. For all such controversies Naga babu is becoming the main cause.

Chiranjeevi always tries to project himself as a gentle man. Really speaking no actor in the field has as many opponents as Chiranjeevi have. Now time is favour to them. That is only the cause for their success. Not only Chiranjeevi... Nagababu and Pavan Kalyan also remain problem creators. Chiranjeevi family has the history of never caring those who had stood in support and extended cooperation to them. This is the sayings of those who are in cine field. Really speaking Sudhakar gave chances to Chiranjeevi but in return he never extended his helping hand to Sudakar. There are allegations that Chiranjeevi brought Brahmanandam against Sudhakar and left him without opportunities. Everybody knows the present position of Narayana Rao like actors who became hero's before to Chiranjeevi. If the argument that by doing the film relinquished by Ramcharn, Arjun became star is real, once in the film where Super Star Krishna was hero, in that film Chiranjeevi acted and became star is also a fact that can't be dismissed. Everybody used to say that Chiranjeevi rose to this level only with his personal efforts but fact is that by acting in star directors films caused his stardom. Nobody is ready to reveal this fact. One year back one reporter asked Chiranjeevi to tell the names of directors who caused for his success. Then Chirnajeevi told the names of directors except Kodi Ramakrishna who gave his first film super hit. Once Star director Kodanda Ramireddy had directed 23 films in which Chiranjeevi was hero. All of them became super hit but Chiru did not tell his name. Kodanda Ramireddy himself raised this point on one occasion. 'I am leaving this for his discrimination' Kodandarami Reddy said.

The erroneous statements given by Chiranjeevi and Pavan Kalyan are not less in number. In 1990 at the time of 'Rowdi Alludu' suiting period one journalist asked him, 'do have the habit of reading the papers?' then his reply was 'no'! Continuously some pictures became hit made Chiru to look towards politics. Then he replied on one occasion that 'I read every paper dailly'! Once Pavan Kalyan told that he had not shown any interest on studies. 'I studied in Telugu medium. My father had no belief on god' like that Pavan Kalyan revelations continues. On another occasion he said that he studied Inter with B.P.C group, on some other occasion he said about his Inter with MPC group. When he went to Guntur, 'I continued my studies here', he says like this. On one occasion when he visited Piduguralla, 'I used to play here' he recollected. Like that whenever visits a place he used to tell the people about the relationship he has with that particular city or town. This has become the nature of Pavan Kalyan.

After founding the Prajarajyam party Chiranjeevi said, 'my life is for the service of the people'. He also assured the people that he never act further in the films. What happened next everybody knows well. Now Pavankalyan says that he has not at all interested in films. Who asked him to act in films? Anybody invited him to film industry to make as hero? These brothers, what they say and for what purpose they expose like this is nobody knows. Can they understand what themselves saying? In cine field also this family has differences with lot of people. Chiranjeevi continued his antagonism with Mohanbabu during his entire cine career. On the issue of 'Tagore' film, How Chiranjeevi created lot of troubles to another hero Rajasekhar is well known to everybody. When Rajasekhar had not extended his support to Prajarajyam and spoken against that party, Chiranjeevi and Pavan Kalyan fans attacked him. The cine hero's belong to 1980 decade used to meet at Chiranjeevi's house. On such occasions Balakrishna didn't received any invitations from them. All these incidents expose the silly behaviour of Chiranjeevi. After 'Rikshavodu' film fell in utter flap, no producer came forward to give opportunity to Chiranjeevi. Then Mohanbabu came forward and gave chiranjeevi a chance to act in 'Hitler' film in which Mohanbabu left his opportunity to act. With that film Chiranjeevi again came into form. Devi Varaprasad gave number of hits to Chiranjeevi and by making the film 'Magamaharaju' he lost everything when that film became flaps. There are allegations that in such situation Chiranjeeve never made any attempt to save Devivar aprasad. There are lot of allegatio ns on his blood bank. Like that Chiranjeevi remain the centre of controversies. He always tried to prevent the raise of others. That is the name acquired by Chiranj eevi family in cine filed. Now Allu family also joined to such oppo nents. Let us see how far this controversy goes further.

- **Differences between Chiru and 'Allu' families**
- **Glittering upon and empty within**
- **Allegations made on each other**
- **Digging pits behind smiles**
- **Nagababu carelessness adding fuel to fire**
- **In previous he made allegations against Endamuri**
- **Allu Arjun is not our side: Nagababu comments**
- **Counter attack by Allu Arjun**
- **Film Industry is in alert**
- **Was Allu Arjun became hero with the film abandoned by Ramcharan?**
- **Is Nagababu has that much of angry?**
- **Is it mistake for Allu Arjun to campaign in favour of his friend?**
- **Is it the habit of Chiranjeevi to leave the friends in need?**
- **Why Chiranjeevi did not save Devi Varaprasad?**
- **Why Chiru did not disclose the role of Kodandarami Reddy in his career development?**
- **Sudhakar made Chiru as Hero**
- **Chiru brought Brahmanandam against Sudhakar**
- **Chiru remain in wealth and his friends are now in troubles**
- **Friendship with Chiru remains ban for producers**

Scan QR to hear and read this news in our Netidhatri

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

బుధవారం 29-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 50 రూ॥ 6.00



# అవినీతిపై ఉక్కుపాదం!

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive



ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



- అవినీతి రహిత తెలంగాణ నిర్మాణం.
- ఆదర్శ తెలంగాణ కోసం సంకల్పం.
- అవినీతి అధికారులను ఏరిపడేస్తోంది!
- గతంలో ఎంత మంది మీద ఆరోణలు వచ్చినా పట్టించుకోలేదు.
- ఎన్ని విజిలెన్స్ ఎంక్వైరీలు జరిగినా చర్యలు తీసుకోలేదు.
- ఉద్యోగుల విచ్చలవిడి తనాన్ని ఆపలేదు.
- అందుకే అవినీతి విపరీతంగా పెరిగింది!
- ఇప్పుడు ఏక కాలంలో ఏరివేత జరుగుతోంది
- వివిధ శాఖలపై దృష్టి సారించిన రేవంత్ సర్కార్
- అవినీతి అధికారుల భరతం.
- ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు హోటళ్లపై దాడులు.
- అనేక మంది నకిలీ వైద్యుల గుర్తింపు.
- తెలంగాణ వ్యాప్తంగా ఆసుపత్రులపై దాడులు.
- హడలెత్తిపోతున్న అక్రమార్కులు.






























హైదరాబాద్ ,నేటిధాత్రి:

అవినీతి ఒక వైరస్ లాంటిది. అది సమాజాన్ని పట్టి పీడిస్తూనేవుంటుంది. ఏ వైరస్‌కైనా మందుంది కాదు. అవినీతి అనే వైరస్‌కు మాత్రం ఇప్పటికి వరకు మందు లేదు. దాన్ని ఆపిన వారు లేరు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో అవినీతి గురించి చర్చ జరుగుతూనే వుంది. సమాజంలో అవినీతి రాజ్యమేలుతూనే వుంది. అయినా ఏ ఒక్కరూ ఆపింది లేదు. ఏ ఎన్నిక జరిగినా, ఏపార్టీ అయినా సరే ముందు చెప్పే మొదటి మాట అవినీతి అంతం. ఇదే మాట దేశంలో జరిగే పంచాయితి ఎన్నికల నుంచి పార్లమెంటు ఎన్నికల దాక చెబుతూనే వుంటారు. ప్రజలు వింటూనే వుంటారు. ఆ ప్రభుత్వంలో అవినీతిని చూస్తూనే వుంటాం. ప్రచారంలో, మ్యానిఫెస్టోలో ప్రతిసారి రాజకీయ పార్టీలు అవినీతిని ఒక అంశంగా చేర్చి అవినీతిని అంతం చేస్తాం. అవినీతి రహిత సమాజం నిర్మాణం చేస్తామంటూ చెప్పని వారు లేరు. అంతే కాదు ప్రభుత్వంలోకి వచ్చిన తొలిరోజు కూడా ప్రతి ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పే ఏకైక మాట కూడా ఇ దే. మరి అవినీతి ఆగిందా? ఎవరూ సమాధానం చెప్పలేరు. ప్రధాన మంత్రులు కూడా అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నవారే... ఇలాంటి పరిస్ధితుల్లో పాలకులు చెప్పడం, జనం వినడం పరిపాటిగానే మారింది. కాని మొదటి సారి తెలంగాణలో రేవంత్ సర్కార్ చెప్పినది చెప్పినట్లుగా అవినీతి అంతం మొదలు పెట్టింది. గతంలో ఎవరూ ఇలా మొదలు పెట్టింది లేదు. అవినీతి ఆపే ప్రయత్నం చేయలేదు.

**మొదటిసారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినది చెప్పినట్లుగా అవినీతి రహిత తెలంగాణ సమాజాన్ని నిర్మాణం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.**

అందుకు పక్కా కార్యాచరణ తీసుకున్నట్లున్నారు. అందుకే ఏక కాలంలో అవినీతి అదికారులను ఏరిపడేస్తున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో గాని, తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్ఎస్ సర్కారులో గాని ఏనాడు జరగలేదు. ఉద్యోగులు చేసిన అవినీతిపై కేసిఆర్ సర్కారు ఏనాడు కదల్లేదు. అంతే కాదు పిర్యాదు దారులకే నష్టం జరిగిందే గాని, అవినీతి చేసిన అదికారులకు మరింత మేలు జరిగింది. పిల్లలకు పాఠాలు చెప్పి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లను జీవో.317 తెచ్చి చెల్లా చెదరు చేశాడు. నిజానికి టీచర్లకు ఎలాంటి ఇతర ఆదాయ మార్గాలువుండవు. వాళ్లు తమ గ్రామంలోనో, పక్కనే వున్న పట్టణంలోనో మాత్రమే వుంటారు. జిల్లా దాటి వెళ్తే వారి జీతానికి, జీవితానికి పొంతన లేకుండాపోతుంది. అలాంటి గురువులను సొంత జిల్లాల్లో వుంచకుండా, ఇష్టం వచ్చినట్లు విసిరేసిన కేసిఆర్ సర్కారు, ఇతర శాఖల ఉద్యోగులను మాత్రం నెత్తిన పెట్టుకున్నది. తెలంగాణ రాక ముందు ఎక్కడైతే పనిచేస్తున్నారో అక్కడి నుంచి పదేళ్ల పాటు కదలించకుండా కొలువులు చేయనిచ్చారు. దాంతో అలా పాతుకుపోయిన అదికారులు చేసిన అరాచాలు అంతా ఇంతా కాదు. వారి సంపాదనకు లెక్కే లేదు. మండలస్ధాయి ఉన్నతాధికారి కూడా కోట్లకు పడగలెత్తారు. ఇక ఆపై ఉద్యోగులు ఎంత సంపాదించారన్నదానిపై లెక్కలు తీసే లెక్కించేందుకు మిషన్లు చాలవన్నంతగా సంపాదించారు. కొన్ని శాఖలకు చెందిన ఉన్నతాదికారులు ఏకంగా రాజకీయాల్లో చేరి ఎమ్మెల్యేలవుదామనుకున్నారు. వందల కోట్లు ఖర్చుపెట్టడానికి సిద్దపడ్డారు. మరి వాళ్లందరికీ అంతంత సొమ్ము ఎలా కూడింది? కేవలం జీతాల మీద ఆదారపడే ఉద్యోగులకు పదేళ్ల కాలంలో వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయి? వందల కోట్ల సంపాదన ఎలా సమకూరింది? ఇలాంటి వాటికి ఎవరు సమాధానం చెప్పాలి. అందుకే కొత్త ప్రభుత్వం వచ్చింది. అవినీతి వ్యవసాయం చేస్తోంది. చేనులో చీడ పీడలను ఏరిపారేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాజాన్ని పీల్చి పిప్పి చేస్తున్న అవినీతి అదికారులను గుర్తిస్తున్నారు. ఏసిబితో వారిని పట్టుకుంటున్నారు. వారి బండారం బైటపెడుతున్నారు. వారి ఆస్ధులను లెక్కిస్తున్నారు. వారిని జైలుపాలు చేస్తున్నారు. అయినా కొంత మంది జైలు నుంచి బైటకు వచ్చి మళ్లీ కొలువు కోసం పైరవీలు కూడా చేస్తున్నట్లు సమాచారం.

**ఇంత తక్కువ కాలంలో ఇంత మంది అవినీతి అదికారులను పట్టుకోవడం అంటే ప్రజల మీద రేవంత్‌రెడ్డికి ఎంత ప్రేమ వుందో అర్ధం చేసుకోవచ్చు.**

ప్రజలకు మేలు ఎంత మేర చేయొచ్చని ఆలోచిస్తున్నారో తెలుసుకోవచ్చు. గతంలో కూడా అవినీతిని అంతం చేస్తామని చాలా మంది ముఖ్యమంత్రులు చెప్పారు. కాని ఎవరూ ఒక్క అడుగు కూడా వేయలేదు. కాని రేవంత్‌రెడ్డి మాత్రం ప్రభుత్వ వ్యవస్ధలే కాదు, ప్రైవేటు వ్యవస్ధలలో కూడా అక్రమార్కులను జల్లెడ పడుతున్నారు. అక్రమార్కులు ఎక్కడ వున్నా, ఏ వ్యాపార రూపంలోవున్నా వారిని పట్టుకుంటున్నారు. అందుకే ప్రజల జీవితాలతో, ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్న హోటళ్లపై ఏక కాలంలో దాడులు చేసి, పెద్దఎత్తున వాటిని మూసేస్తు ×న్నారంటే ప్రజల జీవితాల మీద రేవంత్‌రెడ్డికి వున్న చిత్తశుద్దిని ఇక్కడే గమనించవచ్చు. పేరుకు పెద్ద పెద్ద హోటళ్లు , విసృతమైన ప్రచారాలు, అందమైన భవనాలు, ఇతర హోటళ్లకన్నా ఎక్కువ ధరలు వసూలు చేస్తూ, రోడ్ల మీద కూడా అంత నాసిరకం ఆహార పదార్ధాలు వుండని హోటళ్ల బండారం బైట పెడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారి భరతం పడుతున్నారు. ఇదిలా వుంటే వైద్య వ్యవస్ధను కూడా అక్రమార్కులు చేరి, ప్రజల ప్రాణాలతో ఎలా చెలగాటమాడుతున్నారో తెలిసిపోయింది. గత పదేళ్ల కాలంలో ఏనాడు బిఆర్ఎస్ సర్కారు నకిలీ వైద్యుల గురించిగాని, పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆసుపత్రుల మీద గాని నిఘా పెట్టలేదు. వారి గురించి ఆరా తీయలేదు. వారిని పూర్తిగా విచారించలేదు. జిల్లా వైద్యాధికారులు అడింది ఆట, పాడింది పాటగా మార్చుకొని విచ్చలవిడిగా ఆసుపత్రులకు పర్మిషన్లు ఇచ్చారు. ఆ సర్టిపికెట్లు ఒరిజినలా? లేక డూప్లికేటా? కూడా చూడకుండా ఆసుపత్రుల ఏర్పాటుకు అనుమతులిచ్చారు. దాంతో కనీసం పది కూడా చదవని వారు ఎంబిబిఎస్ బోర్డులు పెట్టుకొని వైద్యం చేస్తుంటే గత పాలకులు చోద్యం చూశారు.

**నకిలీ శంకర్‌దాదాలు ఎక్కడో మారు మూల ప్రాంతాలలో ఆసుపత్రులు ఏర్పాటు చేసుకోలేదు.**

దర్జాగా హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేసుకొని, వైద్యం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరి అలాంటి దొంగ డాక్టర్ల బాగోతాలు కూడా వెలుగులోకి తెస్తున్నారు. ఇక తెలంగాణ మొత్తం దాడులు చేసేందుకు రంగం సిద్దం చేస్తున్నారు. ప్రజా పాలన అంటే ఇలా వుండాలి. ప్రజా పాలకుడు అంటే రేవంత్‌రెడ్డిలాగ వుండాలని ఆదర్శమౌతున్నారు. నిజంగా తెలంగాణలో ఇలాంటి అక్రమార్కులు లేకుండా చేస్తే రేవంత్ పాలన చరిత్రలో నిలిచిపోతుంది. రేవంత్ కీర్తి ఆచంద్ర తారార్కం వెలుగుతుంది. ఎందుకంటే ప్రజలు కోరుకునేది ఒక్కటే..మెరుగైన పాలన. అంటే ప్రజలకు ఎలాంటి కల్తీ లేని ఆహారపదార్ధాలు ప్రజలకు అందాలి. తక్కువలో మెరుగైన వైద్యం అందాలి. అధికారుల నుంచి పనులు వెంటనే ఉచితంగా పూర్తి కావాలి. అసలు ప్రభుత్వాధికారులు వున్నదే ప్రజల సేవ కోసం. వారితో పని చేయించుకోవడం ప్రజల హక్కు. కాని ప్రజల నుంచి ముక్కు పిండి పనిని బట్టి వసూలుచేసుకోవడం హక్కుగా అదికారులు మార్చుకున్నారు. సామాన్యుల జీవితాలతో ఆడుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత సీరియస్‌గా అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్నా లంచాలు తీసుకోవడం అధికారులు మానడం లేదు. అంటే లంచాలకు ఎంతగా అలవాటు పడ్డారో తెలుస్తోంది. లంచం కూడా అదికారులకు ఒక వ్యసనంగా మారినట్లు వుంది. లంచం లేకుండా ఇంటికి వెళ్లలేని పరిస్ధితి వచ్చినట్లుంది. అందుకే ఎలాంటి భయం లేకుండా దర్జాగా లంచాలు తీసుకుంటున్నారు. పట్టుబడుతున్నారు. అయినా వారిలో ఎలాంటి భాద కనిపించడంలేదు. ఎందుకంటే మళ్లీ ఆ కుర్చీలోకి వస్తామన్న నమ్మకం పెరిగిపోయింది. గతంలో ఇలా పట్టుబడ్డ వాళ్లెంతోమంది మళ్లీ కొలువులు చేస్తున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడం జిల్లాల్లో పట్టుబడిన డిప్యూటీ తహసిల్దార్ 2017లో కూడ రైతు నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. మరి మళ్లీ ఎలా కొలువులో చేరాడు. అలా చేరడం పెద్ద సమస్య కాలేదు. అందుకే మళ్లీ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. అంత దర్జాగా లంచం తీసుకుంటున్నారు. ఇలా ఒక్కసారి పట్టుబడిన అదికారుల కొలువులు తొలగిస్తేగాని వారిలో మార్పు రాదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి











నిష్పక్షపాతంగా వార్తల నిజరూపం
# నేటిధాత్రి
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
## 20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

బుధవారం 29-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 50 రూ॥ 6.00



MAY 27
# ఘనంగా "నేటిధాత్రి" చైర్మన్ శ్రీ కట్టా రాఘవేంద్ర రావు గారి పుట్టిన రోజు వేడుకలు



## ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ దాడులు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆర్టీఓ కార్యాలయాల్లో, బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయాలపై ముకుముడిగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రైడ్స్ చేశారు. ఆర్టీఓ ఏజెంట్లును, ఆఫీసర్లు విచారిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట బోర్డర్ చెక్ పోస్ట్, ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం బోరజ్ చెక్ పోస్టుల దగ్గర ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుంది. మహబూబాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో పది మంది ఏజెంట్లను ఏ.సి.బి అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆర్టీఓ ఆఫీసులో పత్రాలను డిటేల్ గా పరిశీలిస్తున్నారు.

## రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు

- తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు
- తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం
- రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేంవత్ రెడ్డి



న్యూఢిల్లీ,నేటిధాత్రి:
తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నలు, తెలంగాణ తల్లి, గీతం

12 లో



## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

### మూడ్రోజుల వేడదుకలకు కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వమైన జూన్ 2న తెలం

12 లో



## ఎన్టీఆర్ దర్శనిక నేత

### ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం': మోదీ

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. 'ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు.సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం' అని మోదీ పేర్కొన్నారు.

## పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

- జయజయహే తెలంగాణ గీతం గురించి తెలుసా
- రాముద్రలో మార్పులపై మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలోరాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా- జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి 'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. 'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదేం రెండునాల్కల వైఖరి..! ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూనే కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నంపై ఎందుకంత చిరాకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ పేర్కొన్నారు.

6 లో



## పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన

### పోలీసుల ఆశ్వర్యంలో పంపిణీ

ఆదిలాబాద్,నేటిధాత్రి:
విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే

12 లో



12 లో

## ఆహ్వానాన్ని సోనియా మన్నించారు

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన నేతగా సోనియా గాంధీని ఆహ్వానించిన రేవంత్



8 లో

## సన్నబియ్యం టెండర్ల రద్దు

- విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



## కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు

ఢిల్లీ ,నేటిధాత్రి:
ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్‌ను కోరారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్

12 లో

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



- ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు
- బాకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి

హైదరాబాద్,నేటిధాత్రి:
దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్

12 లో




## గెలుపు తథ్యం

ఓట్లేసిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

12 లో



12 లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

## చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా

- పక్కా సమాచారంతో 16మంది చిన్నారులకు రక్షణ
- ఆర్ఎంపి డాక్టర్‌తో సహా మరో ఇద్దరి అరెస్ట్

6 లో



నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
29-05-2024 బుధవారం

# ఈదురుగాలులతో వర్షాలు



డెస్క్, నేటిధాత్రి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశా లున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. కాగా, అల్పపీడనం కారణంగా గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పటాయి. ఆదివారం నగరంలో గరిష్ఠం 40. 2 సెల్సియస్‌గా నమోదవ్వగా, సోమవారానికి 2.4 తగ్గి 37.8 డిగ్రీల సెల్సియస్‌గా, కనిష్ఠం 27.0 డిగ్రీల సెల్సియస్‌గా, గాలిలో తేమ 46 శాతం గా నమోదైనట్లుఅధికారులు వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ



**దేస్క్, నేటిధాత్రి:**

తెలంగాణ లో 24 గంటల కరెంటు వాడినం అంటే తెలంగాణ ఉద్యమ విజయం ౧- మాజీ మంత్రి కొప్పుల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ధి కాలం గడుస్తున్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు నిర్వహించాలని బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు గారు నిర్ణయించారు. ఇందులో భాగంగా జూన్1, జూన్2, జూన్3 తేదీల్లో మూడు రోజులపాటు బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించాని జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు రామగుండం లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి కొప్పుల మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలుగా శాంతియుతంగా పోరాటం జరిగిందో తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలు పాల్గొని అనేక ఘట్టాలు దాటి ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఉద్యమ ప్రస్థానమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. నీళ్ళు నిధులు నియామకం పై జరిగిన ఉద్యమం తెలంగాణ ఉద్యమం..అనేక అపవాదులు, అవమానాలు గురైన, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తప్పా ఈ ప్రాంతానికి విముక్తి లేదు, అభివృద్ధి సాధించదు అని కెసిఆర్ గారు పట్టుదలతో పట్టింపు తో తెలంగాణ నినాదాన్ని తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారు.. తెలంగాణ రాష్ట్రం యొక్క ఆవిర్భావం జరగబోతే ఈనాడు జరిగిన తెలంగాణ రాష్ట్రం లో ఉండేదో లేదో గుర్తు చేసుకోవచ్చు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకా పోతే కాళేశ్వరం లాంటి బహుళార్ధక నిర్మాణం జరిగేది కాదు తెలంగాణ లో 24 గంటల కరెంటు వాడినం అంటే తెలంగాణ ఉద్యమ విజయం.. రైతాంగం మూడు కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నులు దాన్యం పండించమంటే తెలంగాణ ఉద్యమ విషయం.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ధి కాలం గడుస్తున్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ధి కాలం గడుస్తున్న సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలు జూన్ 1.వ తేదీ నాడు గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ వద్దగల అమర జ్యోతి వరకు సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ పాల్గొనడం జరుగుతుంది, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు త్యాగం చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘననివాళి అర్పిస్తారు. తెలంగాణ ఆవిర్భావ రోజు., జూన్ 2 తేదీన తెలంగాణ ఆవిర్భావం పై దశాబ్ధి కాలం గడుస్తున్న నేపథ్యంలో%% దశాబ్ధి ముగింపు వేడుకల సభ ను హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారి అధ్యక్షతన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు, ఇదే రోజు హైదరాబాద్ లో పలు దవాఖానాలలో అనాథ శరణాలయాలలో, పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 3.వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకలు నిర్వహించి, ఈ సందర్భంగా పార్టీ జెండాను మరియు జాతీయ జెండాను ఎగరవేస్తారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ధి ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు నేతలను కోరినారు.

# పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి

- ♦ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి :సిఐటియు
- ♦ పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు.

చేశారు గత ప్రభుత్వం కార్మికులను విస్మరించిందని అని చెప్పిన కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం ఏర్పడి కూడా ఆరు నెలలు గడుస్తున్న కార్మికులను పట్టించుకోవడంలేదని అన్నారు వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు స్పెషల్ గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తం



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**

మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమస్యలతో కుడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన నిర్ణయించాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలని వెంటనే విడుదల చేసి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ గా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులునాంపల్లి శంకర్,ఉపాధ్యక్షులువెంకటాచారి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌డ్యామ్‌లో మునిగి ఇద్దరు యువకులు మృతి



**అమరావతి, నేటిధాత్రి:**

విజయనగరం జిల్లా జామి మండలం జాగరం వద్ద విషాదం చోటు చేసుకుంది. గోస్తని నది చెక్‌డ్యామ్ లో మునిగి ఇద్దరు మృతి చెందగా మరొకరు గల్లంతయ్యారు. విజయనగరంలోని కంటోన్మెంట్‌కు చెందిన ఆరుగురు యువకులు ఉదయం ఈత కోసం చెక్‌డ్యామ్ వద్దకు వెళ్లారు. ఆరుగురు యువకుల్లో ముగ్గురు గల్లంతు కాగా అశోక్(19), షాకిత్(16) మృతదేహాల ను గుర్తించారు. గల్లంతైన రజిక్(14) కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. చేతికొచ్చిన కొడుకులు మృత్యువాత పడడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ పై జరిగిన దాడి బాధాకరం

♦ ఈ ఘటనపై కాంగ్రెస్ కు సంబంధం లేదు,

**నిజాంపేట, నేటిధాత్రి:**



నిజాంపేట మండల పార్టీ అధ్యక్షులు మారుతి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట పట్టణం భీఆర్ఎస్ అధ్యక్షుడు మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు పై జరిగిన దాడి బాధాకరమని దీనికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఘటనకి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను రాజకీయం చేయవద్దని, గతంలో వాళ్ళిద్దరూ కలిసి ఆర్థిక లావాదేవీలు ఎన్నో చేశారని వారి మధ్య వచ్చిన వ్యక్తిగత కారణాలవల్ల జరిగిన సంఘటనను కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం సరైనది కాదని హెచ్చరిస్తు ఖండించారు. ముఖ్యంగా ఇలాంటి చర్యలను ఎవ్వరూ కూడా సహించారని భీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పైన నిందలు మోపడం సరైనది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, సత్యనారాయణ రెడ్డి, నరేందర్, వెంకటేష్ గౌడ్, మోహన్ రెడ్డి, కొమ్మట బాబు గరుగుల శ్రీనివాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు




హైదరాబాద్, నేటిధాత్రి: బాంబు బెదిరింపు కాల్స్ హైదరాబాద్ నగరంలో కలకలం సృష్టించాయి. మధ్యాహ్నం ప్రజాభవన్‌లో బాంబు పెట్టినట్లుగా పోలీసులకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి చెప్పాడు. దాంతో అప్రమత్తమైన ప్రజాభవన్‌కు చేరుకొని విస్తృత సోదాలు నిర్వహించారు. సోదాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు ఏవీ కనిపించలేదు. దాంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఫేక్ కాల్‌పై పోలీసులు దృష్టి సారించి.. సదరు వ్యక్తి కోసం ఆరా తీస్తుండగా.. నాంపల్లి కోర్టుకు సైతం బెదిరింపు కాల్ వచ్చింది. నాంపల్లి కోర్టులో బాంబు పెట్టామని.. కొద్దిసేపట్లోనే పేల్చివేయనున్నట్లు అగతంకుడు పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. ఆ తర్వాత పోలీసులు వెంటనే కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. ఇది కూడా ఫేక్ కాల్‌గా గుర్తించారు. పోలీసులు ఫేక్ కాల్‌గా నిర్ధారించారు. ప్రస్తుతం ఫోన్ చేసిన గుర్తు తెలియని వ్యక్తుల కోసం ఆరా తీస్తున్నారు.

# బస్వారాజుపల్లి గ్రామంలో హనుమాన్ కు చందనాభిషేకం

**గణపురం నేటిధాత్రి:**



గణపురం మండల బస్వారాజు పల్లి గ్రామములో ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహానికి మిట్టపెల్లి అరవింద్ దంపతులు మరియు తల్లిదండ్రులతో కలిసి హనుమాన్ మాలాధారణ స్వామి మంగళవారం రోజున హనుమాన్ విగ్రహానికి చందనాభిషేకం స్వామివారికి అలంకరించి ఘనంగా ప్రత్యేక పూజలు జరిపారు స్వాములతో పూజలు నిర్వహించి అనంతరం బిక్ష ప్రారంభించారు హనుమాన్ మాలాధారణ స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు

# గుర్తింపు లేనటువంటి ప్రైవేట్ పాఠశాలలపైన కఠిన చర్యలు తీసుకోవాలి.!

♦ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్



**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.. నేటిధాత్రి:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గుర్తింపు లేనటువంటి ప్రైవేటు పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనీసం ఎలాంటి సౌకర్యాలు లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా పాఠశాలలు నడుపుతూ ధనార్జనయ ధీయంగా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నటువంటి ప్రైవేట్ పాఠశాల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు అన్నారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏ ఒక్క ప్రైవేటు పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేవని అన్నారు కనీసం పాఠశాల చుట్టూ అగ్నిమాపక యంత్రం తిరగడానికి స్థలం లేదన్నారు అదేవిధంగా పాఠశాలకు ఆడతలం లేదు జీవో నెంబర్ ఎంఎస్1 ప్రకారం ఏ ఒక్క పాఠశాల నియమ నిబంధనలు పాటించడం లేదని అన్నారు ఇలాంటి పాఠశాల పైన ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటి పాఠశాలలను అన్నారు అదేవిధంగా పుస్తకాలు మరియు టై బెల్టు అమ్మినట్లయితే అట్టి పాఠశాలల యొక్క గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమాలను నియమ నిబంధనలు ఇచ్చిందన్నారు పాటించిన పక్షంలో మా నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అట్టి పాఠశాలల గుర్తింపు రద్దు అయ్యే వరకు కార్యక్రమం చేపడతామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, జనగం సాంబశివరావు, రాజం రాకేష్, ధర్మయ్య, మరియు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ కమిటీ మంచిరాల జిల్లా ప్రెసిడెంట్‌గా ఎం డి అసిఫ్ నియామకం



**మంచిర్యాల, నేటిదాత్రి:**

కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ కమిటీ మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ గా ఎం డి అసిఫ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు మంగళవారం కాంగ్రెస్ డీస్టిక్ ఇంచార్జి రేగుంట ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ జిల్లా కమిటీ వర్కర్స్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయస్థాయిలో ఫలితాలలో

## మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**మొగుళ్ల పెల్లి, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో చదువుతున్న గోనె రేష్మ, మహమ్మద్ ఆఫీఫా తబుసం, మునిగాల స్టేయిన్స్ దినకరన్, నర్రావుల రాకేష్ లు ఎంపిక కావడం మొట్లపల్లి ఉన్నత పాఠశాల ప్రతిభకు నిదర్శనమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున.. నాలుగు సంవత్సరాలకు అనగా 9వ,10వ, 11వ,12వ తరగతులకు గాను 48 వేల రూపాయలు ఉన్నత చదువులు చదువుకోవడానికి..ఉపకార వేతనంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఈ మెరిట్ స్కాలర్ షిప్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపకార వేతనానికి ఎంపికైన నలుగురు విద్యార్థులతో పాటు గైడ్ గా వ్యవహరించిన ఉమారాణి, వీరయ్యలను మరియు ఉపాధ్యాయ బృందంను ఆయన అభినందించారు. అదేవిధంగా ఎస్ ఎస్ సి 2024 లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన వడ్డేపల్లి పవిత్ర, మెండు జయ ఆదిత్య, జన్నే రోహిత్, ఎండి రజాక్, నాగపురి అక్షితలు పాఠశాల మొదటి, ద్వితీయ స్థానాలలో నిలిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులను తీసుకువచ్చారని అభినందనలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు కే సదానందం, పాఠశాల ఉపాధ్యాయులు వి నరసింహ స్వామి, ఏ సంపత్ కుమార్, బి వీరయ్య, ఎం మధుసూదన్, జి రాజయ్య, కే రవి ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
29-05-2024 బుధవారం

## కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన హనుమాన్ మాల దారులు

**నిజాంపేట, నేటిధాత్రి :**
మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామం నుండి 20 మంది హనుమాన్ మాలాదారులు కల్వకుంట గ్రామం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేయడానికి బయలుదేరారు నేటి అనగా మంగళవారం రోజు నుండి 31 వ తారీకు వరకు కొండగట్టుకు చేరుకుంటారు ఇందులో గురు స్వాములు అందే మాధవరెడ్డి, రావిపల్లి రవీందర్ రెడ్డి, కలచి గారి తిరుపతిరెడ్డి ,మన్నే మహిపాల్, రంజిత్ కుమార్, బురాని బొమ్మ రాజ్ ,బొజ్జ మనోహర్, లక్ష్మీ



నందీశ్వర్ రెడ్డి, అందే సాత్విక్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన చరిత్రకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్

- టీడీపీ 14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్
- ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

**నేటిధాత్రి, వరంగల్ :**
తెలుగు సినిమా రంగాన్ని, దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని టిడిపి 14వ డివిజన్ అధ్యక్షుడు పాషికంటి రమేష్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను పాసికంటి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు, కాలనీవాసులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ ఉపాధ్యక్షుడు ముంద్రాతి శరత్, కార్యదర్శి లాసాని నర్సింగరావు, ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, కోశాధికారి ఆర్మూర్ కుమార్, ప్రతినిధులు ల్యాగల బిక్షపతి, ఈర్ల రాజు, ఓర్సు అంజయ్య, జమండ్లపురి కృష్ణమూర్తి, తౌటి వీరమల్లు, డాక్టర్ రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ నగర సంకీర్తనలు

**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని కౌకొండ గ్రామంలో మంగళవారం హనుమాన్ మాలాధారణ స్వాములు ఉమామహేశ్వర ఆలయం నుండి బయలుదేరి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో తిరుగుతూ శ్రీ రామ నామం జపిస్తూ,పాటలు పాడుతూ, భజనలు చేస్తూ హనుమాన్ నగర సంకీర్తన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉదయం నాలుగు గంటలకే ఊరు ఊరంతా శ్రీరామ నామంతో మార్మోగింది, అందులో ఒక బాలస్వామి కి హనుమాన్ వేషదరణ వేసి కన్నుల విందుగా స్వాములంతా ఊరేగింపుగా భజనలు చేస్తూ వీధుల్లో తిరగడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు అంత ఇండ్లను శుద్ధి చేసుకుని మహిళలు హనుమాన్ స్వాములకు మంగళహారతులు ఇచ్చి పాడి పంటలు బాగుండాలని,గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవదేవున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దౌల్తాబాజి చందర్ రావు,అల్లె బాంబు రమేష్,లింగాల తిరుపతి,బాలస్వాములు అబ్బోజు హరికృష్ణ చారి, ముక్కెర అభిరామ్, లింగాల స్వాతిప్రసన్న గ్రామంలోని హనుమాన్ దీక్ష స్వాములు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ నగర సంకీర్తనను జయప్రదం చేశారు.



## ప్రజల ఆరోగ్యమే పట్టణ ఆరోగ్యం

**ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవ కార్యక్రమం నిర్వహించిన కౌన్సిలర్ సంపత్**

**పరకాల, నేటిధాత్రి :**
28మే వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవలను పురస్కరించుకొని హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది చేత సానిటేషన్ పనుల కార్యక్రమన్ని కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ వార్డులోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండే విధంగా పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ఇంటింటికి చెత్త సేకరణ,డ్రైనేజీలు ఎప్పటికప్పుడు తీపించడం, వీధులలో చెత్త ఉండకుండా శుభ్రపరచడము,నల్లాల ద్వారా ప్రతి ఇంటికి నీళ్లు అందే విధంగా చర్యలు తీసుకోవడం వార్డులోని ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని ప్రజల ఆరోగ్యమే పట్టణ ఆరోగ్య మని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి గంజి వెంకట రెడ్డి,జవాన్ నాగరాజ్, వార్డ్ ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన దురిశెట్టి కుమార స్వామి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మరణ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, వరంగల్ జడ్పిచైర్పర్సన్ గండ్ర జ్యోతి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆదేశానుసారం మృతుడి కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ నారాయణ రెడ్డి, మాందాడి రాజు, అంకెశ్వరపు మొగిలి, వైద్యుల తిరుపతి రెడ్డి, బండ రజినికర్ రెడ్డి, కుసుమ రమేష్ భోగం సాంబరాజు, తుడుం రవీందర్, గజ్జి రమేష్, ఆకుల శివ బ్రదర్స్, రజక సంఘం సభ్యులు పున్నం సాంబయ్య, రాజయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు



## మర్రవ్వ దేవాలయ ప్రాంగణంలో అభివృద్ధికి కృషి చేయాలని వినతి



**డెస్క్, నేటిధాత్రి :**
కథలపూర్ మండలంలోని భూషణ్ రావుపేట గ్రామంలోని మర్రవ్వ దేవాలయ ప్రాంగణంలో అభివృద్ధి వసతుల గురించి మరియు గ్రామంలోని సబ్ స్టేషన్ నుండి మర్రవ్వ దేవాలయం వరకు గల రోడ్డు మరమ్మత్తులు, విద్యుతీ కరణ చేయాలని మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు భూషణరావుపేట గ్రామ అధ్యక్షులు తలారి మోహన్, సోషల్ మీడియా ఇన్చార్జి కూన అశోక్ వినతిపత్రం అందజేశారు దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి మోహన్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్, తలారి అరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ 101వ జయంతి వేడుకలు

**హన్మకొండ, నేటిధాత్రి :**
హన్మకొండ బాలసముద్రం ఎన్.టి.ఆర్. ప్రాంగణంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అధ్యక్షులు ఈగ మల్లేశం ఎన్.టి.ఆర్. చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం స్వీట్లు పంచుకొవడం జరిగింది.
ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ 1.తాడితపీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటు పడిన మహోన్నత వ్యక్తి యుగ పురుషుడు ఎన్.టి.ఆర్. 2.పేద ప్రజల కోసం అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేసిన మహానుభావుడు ఎన్.టి.ఆర్. 3.ముఖ్యంగా వంటిల్లకే పరిమితమైన మహిళల కొరకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించి అనేక మంది మహిళలకు రాజకీయంగా రాణించుటకు స్థానిక సంస్థలలో అవకాశాలు అందే విధంగా మహిళలకు ప్రత్యేక స్థానములు కల్పించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారక రామారావు. 4.నాడు ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలె భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు ఆచరించడం తెలుగుజాతికి గర్వకారణం అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, పి.ఎ.సి.ఎస్. ఛైర్మన్ లక్ష్మారెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్, కరిమిల్ల వెంకటేశ్వరావు, చిమ్మని గోపి మరియు అభిమానులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడ్డ వారికి జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

**కాటారం, నేటిధాత్రి :**
భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామానికి చెందిన జిల్లారపు మల్లిక శ్రీవాణి ఇటీవల ఆటో బోల్తా పడిన ప్రమాదంలో తలకు త్రీవమైన గాయం కాగా ఒక చెయ్యి విరగడంతో నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయం కోసం జయశంకర్ ఫౌండేషన్ వారిని సంప్రదించగా వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరతి పోషన్న, బల్ల సంపత్, మస్కరాజు, బి,సంతు, హసీ, వర్షిత్, తదితర సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలపై కోతుల దాడి



**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని రాయపర్తి గ్రామంలో గత కొన్ని రోజులుగా కోతుల బెడద తో గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.తాజాగా మంగళవారం రోజున ఉపాధి హామీ కూలీలు పనులకి వెళ్తున్న క్రమంలో కోతుల గుంపు వారిపై దాడి చేసింది. ఈ సంఘటనతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. స్థానిక గ్రామపంచాయతీ సమీపంలో ఉదయం ఉపాధి పనుల నిమిత్తం కూలీలు వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా కోతుల గుంపు వారిపై దాడి చేసింది .గ్రామానికి చెందిన వంగర మల్లయ్యపై కోతులు దాడి చేశాయి. దీంతో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కోతుల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడులు

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని కొత్త రోడ్డులో వెలిసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఈ ప్రాంత ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...అ టు నటుడిగా.. ఇటు రాజ కీయ నాయకుడిగా ప్రత్యేకత చాటు కున్న ఎన్టీఆర్ మరణించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా.. ఇప్పటి కీ తెలుగువారి గుండెల్లో నిలిచే ఉ న్నారు. ఎన్టీఆర్ జయంతి.. వర్దంతి వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోఎంతో ఘనంగా నిర్వహిస్తూ,ఆయన సేవలను గుర్తుచేసుకుంటారు అభిమాను లు.గతేడాది తారక రామారావుశత జయంతి వేడుకలను ప్రపంచవ్యా ప్తంగా తెలుగు వారు ఎంతోఘనంగా నిర్వహించారు.మే 28న ఎన్టీఆర్ 101 జయంతిని జరుపుకోవడం హై దర్ నగర్ కొత్త రోడ్డులో గల సాయి బాబా మందిరానికి ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి శేరిలింగంపల్లి ప్రాంత నేతలు,కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున ఉదయమే 9:30 గంటలకు బయలుదేరి ఎన్టీఆర్ విగ్రహానికి పూ లమా లలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఇక్కడి నుండి కార్యక్రమం పూర్తి చేసుకున్న తర్వాత వృద్ధుల సంక్షేమ కేంద్రం వద్దకు అనా ధ్రశమానికి వెళ్లి అక్కడ పండు వయ సులో ఉన్న మహిళ లు,పురుషుల ఇందులో జైనున్న యువత ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పం డ్లు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు కూన సత్యంగౌడ్, కావూరి ప్రసాద్,కొడాలి రవి అంద రికీ చేరేలా పండ్లను పంచిపెట్టడం ఎంతో ఆనందంగా అనిపించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలుశ్రీదేవి,రాజేశ్వరి, సాంబశివరావు రాజేందర్, మన్నేపల్లి సాంబ శివరావు,మారుతికుమార్, మాణిక్యం,వెంకటేష్యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు కోతల సమస్యల పరిష్కారానికై సమావేశం

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
చర్చించడా నికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సెక్రటరీ గాలి బాలాజీ ఆధ్వర్యంలో డీఈ ఆపరేషన్ కొండాపూర్ గరుత్మంతు దుతోసమావేశమయ్యారు. సమావేశ అనంత రం పిసిసి సెక్రెటరీ గాలి బాలాజీ మాట్లా డుతూ గత సంవత్సరంలో గత ప్రభు త్వం వైఫల్యం వల్ల ఈ సంవత్సరం వి ద్యుత్తు సమస్యలు ఏర్పడ్డాయి గత సంవత్సరం గత ప్రభుత్వంలో రొటీన్గా జరిగే విద్యుత్ పనుల మెయింటెనెన్స్ జరగలేదు దాని వల్ల ఈ సంవత్సరం మెయింటెనెన్స్ భారం పెరిగింది చుట్టు కొమ్మలు కొట్టేయడం కరెంటు వైర్ల చెకింగ్ ఇతర పనులు జరుగుతున్న సందర్భంగా కరెంటు అప్పు డప్పుడు తీసేయడం జరుగుతుంది తప్ప విద్యుత్ లోటు వలన కాదు తెలంగాణ రాష్ట్రంలో కావాల్సినంత విద్యుత్ సర ఫరా ఉంది ఎంత మంది కొత్త కనెక్షన్ అడిగినా సరే వెంటనే పర్మిషన్ ఇచ్చే అంత విద్యుత్తు సరఫరా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రొటీన్ గా జరిగే విద్యుత్ మెయింటినెన్స్ బాగా జరుగుతుంది, అని చెప్పారు.ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,డివిజన్ వైస్ ప్రెసిడెంట్లు పొడుగు అప్పారావు దొడ్డి రంగ స్వామి,బి ఆర్ నాయుడు జిల్లాఎస్సీ సెల్ కార్యదర్శి కొత్తగూడె ఫణీంద్ర బచ్చు నాగమల్లేశ్వరరావు బాబ్జి పిడికిటి గోపాల్ చౌదరి పాల్గొన్నారు.



## మరమత్తులకు నోచుకునే మోక్షం ఏప్పుడు

**నేటిధాత్రి, కథలాపూర్ :**
కథలాపూర్ మండలంలోని తాండ్ర్యాల-గంభీర్ పూర్ గ్రామాల మధ్య లో లెవెల్ కల్వర్టు 10 నెలల క్రితం కురిసిన వర్షాలకు ఒకవైపు కోతకు గురైంది. శిథిలావస్థకు చేరుతున్న వంతెనలు కనీస మరమ్మతులకూ నోచుకోవడం లేదు భయం భయంగా వెళుతున్న ప్రయాణికులు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాల్లోని లింకు రోడ్ల లో పురాతన కాలం నాటి వంతెనలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల తరబడిగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, ఆర్అండ్బీ శాఖాధికారులు పట్టించుకోవడం లేదు. వీటిపై నుంచి వెళుతుంటే.. ఎప్పుడు, ఏం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నా పాలకులకు చీమ కుట్టినట్టు కూడా లేదు. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడు తున్నారు. రాత్రివేళల్లో ప్రమాదాలకు గురవు తామని భయాందోళన చెందుతున్నారు. మరో 10 రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి, త్వరగా మరమ్మతు చేయిం చాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## యుగపురుషుడు నందమూరి తారక రామారావు

**ఘనంగా ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు**

**భద్రాచలం, నేటిధాత్రి :**
నందమూరి తారకరామారావు ఒక యుగ పురుషుడని పేదల అభ్యున్నతం కోసం పనిచేసిన మహత్ర నాయకుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాసన్ షేక్ అజీమ్ లు అన్నారు. మంగళవారం నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్నికల నిబంధనవలికి అనుగుణంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులకు పాలు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవా కార్యక్రమాలు అదేవిధంగా పరిపాలన విధానాలు ప్రజా సంక్షేమ పథకాలు ఎన్టీ రామారావు వచ్చిన తర్వాతే భారతదేశంలో ప్రజా సంక్షేమం అంటే ఏంటో తెలిసిందని అన్నారు. ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ అనే నిదానంతో పార్టీ పెట్టి 9 నెలల లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన నిజమైన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు.



అదేవిధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం సగం రేటుకే జనతా వస్త్రాలు పేద ప్రజలకు పక్కా ఇల్లు మహిళలకు ఆస్తిలో సగభాగం దేశంలోనే మొట్టమొదటి సారిగా మహిళలకు పద్మావతి యూనివ ర్సిటీ బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు దేశంలోనే మొట్టమొదటిసారిగా మైనారిటీలకు మైనార్టీ కార్పొరేషన్ ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ ప్రపంచంలో తెలుగువారు ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదే శం పార్టీ తెలుగువారు ఉన్నంతకాలం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ నాలుగో తారీఖు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం ఆంధ్రాలో ప్రభంజనం సృష్టించి అధికారాన్ని చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడుసు మల్లి జగదీష్ చావ లక్ష్మీనారాయణ ఎండి అలీమ్ ఖాన్ బాసిన రామకృష్ణ రామారావు పరిమి శీను తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం కంభంపాటి సురేష్ కుమార్ కోనేరు రాము నూతలపాటి దాసయ్య పోటు వెంకటేశ్వరరావు బాసిన రామకృష్ణ రాఘవరావు దుక్కుపాటి ప్రకాశరావు శ్రీనివాసరావు కొడాలి చంటి రాంబాబు తాళ్లూరు చిట్టిబాబు మహిళలు తాతా సీత కోనేరు గౌతమి తదితరులు పాల్గొన్నారు.



## చార్ మార్.. పాంచ్ మార్..చే మార్

కానీ మల్లన్న ముందు అన్ని పరార్...
ముక్కుసూటిగా మాట్లేడే మగాడు..
ఆయన ముందు ఎవరు నిలవడు..
మల్లన్న... ఏందన్న నీ ధైర్యం...
అన్యాయాన్ని ఎదురిస్తాడు..
నేను ఉన్న అని భరోసా ఇస్తాడు..
కష్టం వచ్చి ఆయన గడప తొక్కితే...
ఆ కష్టానికి కారకులేవరో... వాళ్ళతో
ముక్కుసూటిగా మాట్లేడే గుండె ధైర్యం ఉన్న మనిషివి...
అన్నా నాకు న్యాయం కావాలి అని అంటే..
అన్యాయం చేసిన వాడిని వదిలిపెట్టడు..
ఎంతో మందికి వెలుగునిచ్చి..
తాను మాత్రం చీకటిలో పోరాటం చేస్తూ...
ఏ అధికారం లేకుండానే రాజకీయ అవినీతిని చీలుస్తూ..
చెమటలు పట్టిస్తున్నాడు అంటే.. అదే అధికారం మనం ఇస్తే మనకోసం
అన్యాయాన్ని ఎదురిస్తూ.. మనకంటూ ఎవరు ఉన్నారు అంటే మన తీన్మార్ మల్లన్న ఉన్నాడు అని గొప్పగా చెప్పుకునే రోజు రావాలని ఎదురు చూస్తూ...

టీ. క్రాంతి కుమార్
73860 50243

# పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

**▸▸జయజయహే తెలంగాణ గీతం గురించి తెలుసా ▸▸రాముద్రలో మార్పులపై మండిపడ్డ కేటీఆర్**



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పిచ్చోడి చేతిలోరాయిలా తయారయ్యిందని, రేవంత్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర గేయంలో మార్పులకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టగా, తాజాగా రాష్ట్ర రాజముద్రపై సైతం మార్పులు చేపడుతుండటంతో మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలాగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉందంటూ కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ రూపొందించిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా- జమునా తహజీబుకి ప్రతీకలుగా కాకతీయ తోరణం, చార్మినార్ ఉండటం.. రాచరిక పోకడనట అంటూ అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతంలో మాత్రం రాజముద్రలో ఉన్న చార్మినార్ గురించి 'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' అని పాడుకోవాలి అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. 'కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి ! అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గాని, ఆయన మంత్రి వర్గంలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా ? అని సోషల్ మీడియా వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదేం రెండునాల్కల వైఖరి..! ఇదెక్కడి మూర్ఖపు ఆలోచన అంటూనే కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం.. చార్మినార్ చిహ్నంపై ఎందుకంత చిరాకు అని కేటీఆర్ ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. జయజయహే తెలంగాణ గీతంలో ఏముందో తెలుసా ? కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప అని, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే ఈ చార్మినార్ చిహ్నం. అధికారిక గీతంలో కీర్తించి.. అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా..? రెండు నాల్కల ధోరణి ఏంటని ప్రశ్నించారు. చార్మినార్ అంటే ఒక కట్టడం కాదు.. విశ్వనగరం హైదరాబాద్ కు ఐకాన్ అన్నారు. కాకతీయ కళాతోరణం అంటే ఒక నిర్మాణం కాదు.. సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకం కానీ.. వాటిని రాష్ట్ర అధికారిక చిహ్నం నుంచి తొలగించడం అంటే.. తెలంగాణ చరిత్రను చెరిపేయడమే అని, 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అని కేటీఆర్ రాసుకొచ్చారు.
కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉంటే.. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగిస్తుందా చెప్పండి. భారత జాతీయ చిహ్నంలో అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన 3 సింహాలు ఉన్నాయి.. జాతీయ పతాకంలో ధర్మచక్రం ఉందని, వాటిని ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా ? అసెంబ్లీని కూల్చేస్తారా ? నేడు తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారు.. రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా అని ఎక్స్ లో కేటీఆర్ ట్వీట్ చేశారు. గత పదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ రాష్ట్ర ప్రజల ఆమోదం ఉంది. సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకం సైతం ఉందన్నారు. కానీ నేడు రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో తెలంగాణ అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. ఓరుగల్లు సాక్షిగా... మీ సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరించి, తెలంగాణ ప్రజల్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారు.

# ఎన్టీఆర్ ఆర్శనిక నేత: మోడీ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. 'ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను



ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం' అని మోదీ పేర్కొన్నారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీం షాక్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. తనకు మరో వారం రోజులపాటు మధ్యంతర బెయిల్ గడువు పొడిగించాలని కేజ్రీవాల్ పెట్టుకొన్నఅత్యవసర పిటిషన్‌ను సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం.. కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ పిటిషన్‌పై తదుపరి ఆదేశాల కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు పంపుతున్నట్లు వెకేషన్ బెంచ్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో మని లాండరింగ్ వ్యవహారంలో సీఎం కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మే 21వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన తీహాడ్ జైలుకు తరలించింది. అయితే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన పార్టీ తరఫున ప్రచారం నిర్వహించు కోవాలంటూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీ కేజ్రీవాల్‌కు కండిషన్లతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ క్రమంలో జూన్ 2వ తేదీన మళ్లీ లొంగిపోవాలని కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని.. దీంతో తనకు మరో వారం రోజుల బెయిల్ పొడిగించాలంటూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ జేకే మహేశ్వరి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పై విధంగా స్పందించింది.

# చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠా





**➤పక్కా సమాచారంతో 16మంది చిన్నారులకు రక్షణ**
**➤ఆర్ఎంపి డాక్టర్‌తో సహా మరో ఇద్దరి అరెస్ట్**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
చిన్నారులను విక్రయిస్తున్న అంతర్‌రాష్ట్ర ముఠాను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి 16 మంది చిన్నారులను కాపాడారు. వీరిలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నట్టు గుర్తించారు. ఇటీవల మేడిపల్లిలో చిన్నారి విక్రయంతో ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం పీర్జాదిగూడలో రూ. 4.50లక్షలకు ఆర్ఎంపీ డాక్టర్ శోభారాణి శిశువును విక్రయించారు. ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠాగుట్టు రట్టయింది. మొత్తం 16 మంది చిన్నారులను ఈ ముఠా విక్రయించినట్టు నిర్ధరించారు. కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం మీడియాకు వెల్లడించారు. 'ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాం. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్న ట్టు గుర్తించాం. దిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతు న్నట్టు దర్యాప్తులో తేలింది. దిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేం దుకు ప్రత్యేక బృందం వెళ్లింది. తల్లిదండ్రుల నుంచి రూ. 50వేల కు కొనుగోలు చేసి.. రూ. 1.80 లక్షల నుంచి రూ. 5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారు' అని రాచకొండ సీపీ తెలిపారు.

# వెయ్యికి లక్ష రూపాయాల ఖర్చు

## బిర్యానీ తిని ఆస్పత్రి పాలు

**రంగారెడ్డి,నేటిధాత్రి:**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెస్టారెంట్స్, హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. దాదాపు అన్ని హోటల్స్‌లో కుళ్లిన ఆహార పదార్థాలు దర్శనమిస్తున్నాయి. ఆ దృశ్యాలను చూసి అధికారులు షాక్ అవుతున్నారు. హోటల్స్ యజమానులను హెచ్చరిస్తున్నారు. పాడైన ఆహార పదార్థాలను తినాలంటేనే జనాలు జంకుతున్నారు.
మొన్న లక్డీకాపూల్‌లోని ద్వారకా హోటల్‌లో క్యారెట్ హల్వా తిన్న మహిళ వాంతులు, విరేచనాలకు గురైన సంగతి తెలిసిందే. తాజాగా షాద్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి కూడా హోటల్ బిర్యానీ తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.
వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని అప్పరెడ్డిగూడకు చెందిన కావలి నరేందర్ తన పెళ్లి రోజున(మే 22) షాద్‌నగర్‌లోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. బిర్యానీ



ఆర్డర్ చేసి, కుటుంబ సభ్యులంతా ఆరగించారు. ఇంటికి చేరుకున్నాక ఒకరి తర్వాత ఒకరికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. నరేందర్‌కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పటి వరకు ఆయనకు రూ. లక్ష వరకు ఖర్చు అయింది. హోటల్‌లో బిర్యానీ తిన్నదానికి వెయ్యి ఖర్చు అయినట్లు బాధిత వ్యక్తి తెలిపాడు.

# ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

## ఆకతాయిల బెదరింపు కాల్‌గా గుర్తింపు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
హైదరాబాద్ బేగంపేటలోని ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. కాసేపట్లో ప్రజా భవన్ పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం ఓ దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్‌లో ఎక్కడా బాంబు దొరకకపోవడంతో అది ఫేక్ కాల్‌గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. చివరికి ఆ కాల్ ఆకతాయిల పనిగా గుర్తించారు. ఫేక్ ఫోన్ కాల్‌పై మంత్రి సీతక్క స్పందించారు. తాము ప్రజలకు స్వేచ్ఛగా ప్రజాభవన్‌లోకి వచ్చే అవకాశం ఇస్తే ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. ఎవరైనా రావొచ్చని తాము ప్రజాభవన్ గేట్లు ఓపెన్ చేసి పెడుతున్నామని అన్నారు. కొందరు కావాలనే ఇలాంటి కాల్స్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తాము కష్టాలను చెప్పుకునేందుకు ప్రజాభవన్‌లోకి అందర్నీ అనుమతిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం చెకింగ్ జరుగుతోందని.. వాస్తవాలు తెలుస్తాయని సీతక్క వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ వ్యతరేకుల ఫోన్ల ట్యాపింగ్

**➤మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో పనులు ➤అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలంలో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చాయి. దర్యాప్తు బృందానికి భుజంగరావు కీలక విషయాలు వెల్లడించారు. 'భారాసకు వ్యతిరేకంగా పనిచేసే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు సహకారంతో ట్యాపింగ్ చేశాం. భాజపా, కాంగ్రెస్‌లకు ఆర్థికంగా సాయపడే వారి ఫోన్లు ట్యాప్ చేశాం. భారాసలో వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ చేశాం. ఎస్ఓటీ, టాస్క్‌ఫోర్స్ సహకారంతో ఫోన్ ట్యాపింగ్ చేశాం. విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశాం' అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం. 'విపక్ష నేతల కుటుంబసభ్యుల ఫోన్లు, వాహనాలు ట్రాక్ చేశాం. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో ట్యాపింగ్ చేశాం. మూడు ఉప ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ చేశాం. మునుగోడులో భాజపా, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాప్ చేశాం. మాదాపూర్ ఎస్ఓటీ పోలీసుల మద్దతుతో ఆపరేషన్ చేపట్టాం. మళ్లీ భారాసను అధికారంలోకి తెచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. భారాస నేతల సూచనలతో పలు సెటిల్‌మెంట్లు చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల వివాదాలు సెటిల్ చేశాం. రెండు ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి భారీగా డబ్బు తరలించాం. భారాస నేతల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బు తీసుకెళ్లాం' 'రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావు ఎలక్టోరల్ బ్యాండ్లు కొనేలా చేశాం. మాట వినకపోతే కేసులతో ఇబ్బంది పెడతామని హెచ్చరించాం. కామారెడ్డి అసెంబ్లీ ఎన్నిక కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. వెంకటరమణారెడ్డి, రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డిపై నిఘా పెట్టాం. పేపర్ లీకేజీపై కేటీఆర్‌ను విమర్శించిన వారి ఫోన్లు ట్యాప్ చేశాం' అని భుజంగరావు చెప్పినట్లు సమాచారం.

# ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

**డెస్క్,నేటిధాత్రి:**
సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ధి ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ధి సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాలను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినెట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. అయితే సాధారణ ఎన్నికల పక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గట్టిదని ప్రచారం చేసుకునేందుకు మాత్రమే పనికి వస్తుంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. అలాగే ఇంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రక్రియ సాగడం వల్ల కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న భారత్‌లో ఇంత సుదీర్ఘ ప్రక్రియ అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాయుధ బలగాల తరలింపు, సిబ్బందిని తరలించడం వంటి పనుల కోసం ఏడు దశలకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ పక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికలతంతు కారణంగా అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. ఇంతటితో ఇది ఆగిపోవడం లేదు. మళ్లీ మళ్లీ అనేకానేక ఎన్నికలు వస్తూనే ఉంటాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సజావుగా ఈ ప్రక్రియ పద్దతి ప్రకారం సాగుతోంది. అలాంటి పద్దతినే మనం అవలంబించాలి. వరుసగా ఎన్నికలను నిరోధించి దేశవ్యాప్తం ప్రతి ఐదేళ్లకు ఓ మారు ఎన్నికలు జరిగేలా ఓ రోజును నిర్ణయించాలి. అందుకు లనుగుణంగా చట్టం చేయాలి. దానిని తూచ తప్పకుండా పాటించచేలా విధాన రూపకల్పన జరగాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలోపటిష్టమైన పద్దతికి, కొన్ని విలువలకు ఇవి అద్దం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ పక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి. ఇదంతా ఎందుకంటే మనమంతా కేవలం ఎన్నికలకే పరిమితం కారాదని గుర్తించాలి.



ఇదంతా కేవలం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా మార్చుకున్న ప్రక్రియగా గుర్తించాలి. ఇలాంటి ప్రక్రి వల్ల కలుగుతున్న నష్టాలను చర్చించాలి.ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముమ్మందు స్థానిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇలా వరుస ఎన్నికలతో ఖజానాపై భారం పడనుంది. ఇదంతా ప్రజలు కట్టిన డబ్బుల నుంచే వసూలు చేస్తారని తెలుసు. అలాగే రెండుచోట్లా పోటీచేయడం..ఓ చోట రాజీనామా చేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఎమ్మెల్యేకో, ఎంపికో పోటీ చేయడం, ఉన్న పదవికి రాజీనామా చేయడం, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించడం, దానికి మళ్లీ డబ్బులు తగలెయ్యడం కూడా అవసరమా అన్నది కూడా చర్చించాలి. కెసిఆర్ మరోమారు అధికారం నిలుపుకోవడానికి ఆరు నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారు. దీంతో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి వచ్చింది. కేవలం కెసిఆర్ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలు రెండుసార్లు ఓటేయాల్సి వచ్చింది. రెండుసార్లు ఖర్చులు భరించాల్సి వచ్చింది. ఇలా చేయాల్సి వచ్చినప్పుడు ఖర్చును ఎవరు భరించాలి అన్నది కూడా చర్చించాలి. జనగామ ఎమ్మెల్యే పదవి కోసం పల్లా రాజేశ్వర రెడ్డి ఎమ్మెల్సీగా రాజీనామా చేశారు. ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఖర్చును ప్రజలు ఎందుకు భరించాలో చర్చించాలి. రెండుచోట్ల పోటీ చేయడం, రాజీనామాలు చేయడం, వంటివన్నీ రాజకీయ నాయకుల ఖాతాలో వేయాలి. వారే ఖర్చులను భరించేలా చట్టం చేయాలి. అప్పుడే ఇలాంటి విపరీత పరిణామాలు సాగవు. రాహుల్ గాంధీ ఇప్పుడు రెండుచోట్లా పోటీ చేస్తున్నారు. అంతకు ముందు మోడీ, కెసిఆర్ కూడా రెండుచోట్లా పోటీ చేశారు. ఇవన్నీ ప్రజలపై భారం మోపేవే. ఇలాంటి దౌర్భాగ్యాలను అరికట్టాలి. ఇవన్నీ చూశాక అయినా జమిలి ఎన్నికలు ఎందుకో ఇప్పుడు చర్చించాలి. ఇలాంటి అనేకానేకంగా వచ్చిన సందర్భాలను చర్చించాలి. అప్పుడే మనకు రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఎన్నిమార్లయినా ఎన్నికలకు వెళ్లాలన్న కుట్రలు ఛేదించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలి. అప్పుడే మన ఖజానాపై వేలకోట్ల భారం తప్పుతుంది.

# ఎవరికి ఎన్ని సీట్లు..ఎవరు విజేతలు

**➤ఏడు దశల పోలింగ్‌తో ఉత్కంఠలో నేతలు ➤ఎవరికి వారే సొంత విశ్లేషణలు..**

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
బీజేపీకి సొంతంగా మెజారిటీ వస్తుందా? రాదా? అనే ఎడతెగని చర్చ ఇప్పుడు దేశవ్ఆయప్తంగా సాగుతోంది. ఇండియా కూటమిదే అధికారం అని ఆ కూటమి అనుకూల ప్రజలు, నాయకుల, మీడియా ఘోషిస్తోంది. మరోదశ జూన్ 1న ఎన్నిక పూర్తయితే 4న కౌంటింగ్‌తో విజేతలు ఎవరు, పరాజితులు ఎవరన్నది తేలనుంది. ఈ క్రమంలో జాతీయ ప్రధాన స్రవంతి న్యూస్ టెలివిజన్ చానళ్ల నుంచి ప్రాంతీయ వార్తా చానళ్ల వరకూ, ఇంకా వందలాది యూట్యూబ్ చానళ్ల వరకూ అన్నదశల పోలింగ్ పూర్తికాక ముందునుంచే పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై చర్చోపచర్చలు, అంచనాలు, విశ్లేషణలు చేస్తున్నాయి. ఇప్పుడు కేంద్రంలో సొంత మెజారిటీతో ఎన్డీయేకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ వరుసగా మూడోసారి కూడా సాధారణ మెజారిటీకి అవసరమైన 272 స్థానాలు దక్కించుకుంటుందా అన్న చర్చ మరోవైపు సాగుతోంది. సొంత మెజారిటీ రాకుంటే తన కూటమిలో భాగస్వాములైన జేడీయూ, జేడీఎస్, ఎల్జేపీ, ఎన్సీపీ, శివసేన చీలికవర్గాల మద్దతుతో బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పదనే సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, యోగేంద్ర యాదవ్ లాంటి అంచనాకర్తలు మోడీకి పూర్తి మెజార్టీ వస్తుందని చెబుతున్నారు. వివిధ టీవీ చానళు చర్చల మీద చర్చలు జరిపిస్తూ ఎన్నికల నిపుణులతో అంచనాలను చెప్పించడం ద్వారా ప్రజల మూడ్ ఇదేనంటే ప్రచారం చేసుకుం టున్నాయి. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా మెజారిటీ సీట్లు సాధించిన యూపీఏ పదేండ్లు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికల్లో వచ్చినవి వరుసగా 145, 206 లోక్‌సభ సీట్లే. అనూహ్యరీతిలో బీజేపీ 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో సాధారణ మెజారిటీకి అవసరమైన సీట్ల కంటే కాస్త ఎక్కువే అంటే 282, 303 స్థానాలు సంపాదించడంతో దేశంలో తిరుగులేని ఆధిపత్యానికి తెరతీసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం 1984 డిసెంబర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లతో భారీ మెజారిటీ సాధించింది. ఆ తర్వాత వరుసగా 1989, 1991, 1996, 1989, 1999, 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌గా పరిగణించే 272 స్థానాలు రాలేదు. కిందటి రెండు లోక్‌సభ ఎన్నికల్లో త్రిశంకు లోక్‌సభకు అవకాశం లేకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఈసారి హంగ్ తప్పదన్న చర్చను ఇండియా కూటమి నుంచే ప్రారంభించారు. బీజేపీ చచ్చీచెడీ సింపుల్ మెజారిటీ సాధిస్తుందని కొందరు, 180 సీట్లు దాటవని మరికొందరు చెబుతున్నారు. ఇప్పుడు మీడియాలో, బయటా ఇవి ఆసక్తికర అంశాలుగా మారాయి. ఎలక్షన్ కన్సల్టింగ్ సంస్థ ఐపాక్ మాజీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 లేదా 370కి మించి సీట్లు రావడం అసాధ్యమంటూనే సాధారణ మెజారిటీ ఈ పార్టీ ఖాయంగా సాధిస్తుందని జోస్యం చెప్తున్నారు. బీజేపీ సాధించే పార్లమెంటు సీట్లపై ఇలా అంచనాలు సాగుతుంటే, ప్రధాన ప్రతిపక్ష హోదా కిందటి రెండు ఎన్నికల్లో దక్కించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిదే అధికారమని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. బీజేపీకి కిందటి రెండు ఎన్నికల్లో వచ్చిన విధంగా సొంతంగా మెజారిటీ 2024లో రాదని, అయితే తన ఎన్డీయే మిత్రపక్షాలకు వచ్చిన సీట్లతో బీజేపీకి వచ్చిన స్థానాలను కలిపితే సాధారణ మెజారిటీకి అవసరమైన బలం సమకూరు తుందని యోగేంద్ర అంచనా వేశారు. అలాగే, ఎవరూ జోస్యం చెప్పడానికి సాహసం చేయని రీతిలో ఆయన ఈసారి కాంగ్రెస్ పార్టీకి 85 నుంచి వంద సీట్లు వస్తాయని, 'ఇండియా' కూటమి పార్టీలకు వచ్చే సీట్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఏ మాత్రం సరిపోవని కూడా అంచనా వేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా 'సెంచరీ' చేసే అవకాశం లేదని, ఈ పార్టీ అగ్రనేత అసలు లక్ష్యం తన బలం 52ను 70 సీట్లుకు పెంచుకోవడమేనని అనేక మంది రాజకీయ పండితులు సాధికారికంగా చెప్తున్నారు. ఏదేమైనా, దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ జాతీయ ఎన్నికల పక్రియ కారణంగా అనేక మంది



ఎన్నికల నిపుణులు, విశ్లేషకులు తగినన్ని సంఖ్యా వివరాల ఆసరా లేకుండానే తమ అంచనాలు ప్రచారంలో పెట్టుకోవడానికి అవకాశం వచ్చింది. ఇకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే భారత్‌లో ఆ ప్రజాస్వామ్య పక్రియలో అతి కీలకమైన పోలింగ్ సమాచారాన్ని వెల్లడించడంలో ఇసి ఇలా మీనమేషాలు లెక్కించడం దేశ ప్రతిష్టకు కూడా భంగకరం. ఓటింగ్ శాతం వివరాలను వెల్లడించడానికి తొలి దశ పోలింగ్ ముగిశాక 11 రోజులు, రెండో దశ పూర్తయ్యాక నాలుగు రోజులూ పట్టడం విస్తుగొలుపుతోంది. అంతేగాక పోలింగ్ ముగిసిన తరువాత ప్రకటించిన దానికంటె నాలుగైదు శాతం అధికంగా జరిగిందని తుది ఓటింగ్ వివరాలు వెల్లడించడం సందేహాలను మరింత పెంచుతోంది. ఇసి డేటా విశ్వసనీయతపైనే నీలినీడలు ముసురుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికలన్నిటా పోలింగ్ ముగిసిన 24 గంటల్లోనే తుది వివరాలు వెల్లడించిన కమిషన్ ఈ ఆధునిక ఇంటర్నెట్ యుగంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోందన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను ఇసి తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనిపై ఇసికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. మొదటి, రెండవ విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఇసి వెల్లడించిన పోలింగ్ శాతం కంటే ఆ తర్వాత విడుదల చేసిన ఓటింగ్ శాతం 5-6శాతం ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలను ఇక్కడ ఎలా విశ్లేషించాలన్నదే సమస్య. ఓటింగ్ వివరాల వెల్లడిపై ఇసిని ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం సైతం చేతులెత్తేయడం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం పాటు ఎన్నికల కారణంగా ఎవరికి వారు సొంత అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

నేటిధాత్రి

Happy Birthday

# ఘనంగా "నేటిధాత్రి" చైర్మన్

# శ్రీ కట్టా రాఘవేంద్ర రావు గారి

# పుట్టిన రోజు వేడుకలు




















# 45 మంది మృతి

**దుబాయ్, నేటిధాత్రి:**
గాజా స్ట్రిప్‌లోని రఫా నగరం నుంచి తరలి వెళ్లినవారు తలదాచుకుంటున్న శిబిరంపై ఇజ్రాయెల్ దాడులు చేసినట్లు గాజా వైద్య శాఖ సోమవారం తెలిపింది. ఈ దాడుల్లో దాదాపు 45 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. గత ఏడాది అక్టోబరు 7 నుంచి జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడుల్లో కనీసం 36,050 మంది మరణించారని, 81,026 మంది గాయపడ్డారని తెలిపింది.



# ఎవరెస్ట్‌పై ట్రాఫిక్ జామ్

ఎవరెస్ట్‌పై ఇటీవల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఈ శిఖరం పర్వాతారోహకులతో కిక్కిరిసిపోయింది. పర్వతాన్ని అధిరోహించేందుకు పెద్ద ఎత్తున సాహసికులు రావడంతో భారీ క్యూలలో వారు చిక్కుకుపోయారు. ఈ వీడియోను ఓ పర్వతారోహకుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది.



# సాంకేతిక సమస్య

## అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం మరోసారి వాయిదా




**డేస్క్, నేటిధాత్రి:**
తిరుపతి ఆంధ్రప్రదేశ్ తిరుపతిలోని శ్రీహరికోట నుంచి జరగాల్సిన ప్రైవేట్ రాకెట్ అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగం మరోసారి వాయిదా పడింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ వేదికగా మంగళవారం ఉదయం రాకెట్‌ను ప్రయోగించాల్సి ఉన్నది. అయితే ప్రయోగానికి ముందు సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇస్రో శాస్త్రవేత్తలు వాయిదావేశారు. దీంతో నాలుగోసారీ రాకెట్ ప్రయోగం వాయిదాపడినట్లయింది. చెన్నైకి చెందిన ప్రైవేటు స్టార్టప్ కంపెనీ అగ్నికుల్ కాస్మోస్ ఏరోస్పేస్ సంస్థ అగ్నిబాణ్ సబ్ ఆర్బిటాల్ టెక్నాలజీ డిమానిస్ట్రేటర్ (సార్టెడ్) రాకెట్ ప్రతిష్ఠత్మాకంగా రూపొందించింది. సొంత లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుచేసి సముద్ర మట్టానికి తక్కువ ఎత్తులో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాలనుకున్నది. షెడ్యూల్ ప్రకారం 8 గంటల కౌంట్‌డౌన్ అనంతరం మంగళవారం ఉదయం 5.48 గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉన్నది. అయితే సాంకేతిక సమస్య తలెత్తడంతో చివరి నిమిషయంలో ప్రయోగాన్ని నిలిపివేశారు.

# మ్యానిఫెస్టో' వాగ్దానాలు అవినీతి కాదు సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఎన్నికల మ్యానిఫెస్టోలో తాయిలాలను ప్రకటించే రాజకీయ పార్టీలకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. మ్యానిఫెస్టోల్లో పొందుపరిచే వాగ్దానాలు ఎన్నికల చట్టాల ప్రకారం అవినీతి కిందకు రావని స్పష్టం చేసింది. కర్ణాటకలోని చామరాజ్‌పేట్ శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బీజెడ్ జమీర్ అహ్మద్ ఖాన్ 2023లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించడాన్ని సవాల్ చేస్తూ అదే నియోజకవర్గానికి చెందిన ఓటర్ శశాంక జే శ్రీధర కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆర్థిక సాయం చేస్తామని వాగ్దానాలు చేసిందని.. ఇది అవినీతితో కూడిన ఎన్నికల కార్యకలాపం అవుతుందని ఆరోపించారు. దీనిపై హైకోర్టు తీర్పు చెప్తూ, తాము అధికారంలోకి వస్తే, అమలు చేయబోతున్న విధానాల గురించి రాజకీయ పార్టీ చెప్పడం అవినీతి కిందకు రాదని స్పష్టం చేసింది. దీనిపై అప్పీలును సుప్రీంకోర్టు తాజాగా విచారించి డిస్మిస్ చేసింది.

# హాలీవుడ్ నటుడు జానీ వాక్టర్ హత్య!

**వాషింగ్టన్: నేటిధాత్రి:**
ప్రముఖ హాలీవుడ్ నటుడు జానీ వాక్టర్(37) హత్యకు గురయ్యాడు. లాస్ ఏంజెల్స్‌లో దొంగలు జరిపిన కాల్పుల్లో ఆయన మరణించినట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తాకథనాలు వెలువడ్డాయి. 'జనరల్ హాస్పిటల్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు అందుకున్న వాక్టర్ మృతిని అతడి తల్లి, ఏజెంట్ నిర్ధారించారు. కొంత మంది దొంగలు వాక్టర్‌పై తుపాకీ కాల్పులకు పాల్పడ్డారని, ఈ ఘటనలో తన కుమారుడు ప్రాణాలు కోల్పోయాడని వాక్టర్ తల్లి మీడియాకు తెలిపింది.



# మస్క్ ఎక్స్ఏఐ నుంచి సూపర్ కంప్యూటర్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
తన ఏఐ స్టార్టప్ ఎక్స్ఏఐ ద్వారా సూపర్ కంప్యూటర్ తయారు చేయాలని సంకల్పించినట్టు టెక్ దిగ్గజం, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఈ నెలలో ఇన్వెస్టర్లకు వెల్లడించారు. ఈ అడ్వాన్స్‌డ్ సూపర్ కంప్యూటర్ నెక్ట్స్ జనరేషన్ ఏఐ చాట్‌బాట్, గ్రోక్‌లను మళ్లీ తయారు చేసినట్టుగా ఉంటుందని మస్క్ తెలిపారు. 2025 ఆఖరులోగా ఈ సూపర్ కంప్యూటర్‌ను ఆపరేట్ చేయాలని వెల్లడించారు. ఈ సూపర్ కంప్యూటర్‌ను హెచ్100 గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లతో తయారు చేయాలని.. ప్రస్తుతమున్న సూపర్ కంప్యూటర్ల కంటే ఇది నాలుగు రెట్లు పెద్దదిగా ఉంటుందని చెప్పారు.



# 2 వేల మంది సజీవ సమాధి



నైరుతి పసిఫిక్‌లోని ద్వీప దేశమైన పాపువా న్యూ గినియా లో తీవ్ర ప్రకృతి విపత్తు కారణంగా ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. రాజధాని పోర్ట్‌మోర్స్‌బీకి 600 కిలోమీటర్ల దూరంలోని ఎంగా ప్రావిన్స్‌లోని కవోకలామ్ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడిన ఘటనలో 2 వేల మంది సజీవ సమాధయ్యారు. ఈ విషాద సమయంలో ద్వీప దేశానికి భారత్ (%×అఽఖు%) అండగా నిలిచింది. తక్షణ సాయం కింద 1 మిలియన్ డాలర్లు ప్రకటించింది ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు విషాద ఘటనపై భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో ఉన్న పసిఫిక్ ద్వీప దేశానికి అన్ని రకాలుగా మద్దతు, సహాయాన్ని అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. శుక్రవారం రాత్రి పపువా న్యూ గినియాలోని పర్వతప్రాంతాల్లో భారీ వర్షాలు కురియటంతో అక్కడి వందలాది గ్రామాలపైకి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో వేలాది ఇండ్లు నేలమట్టమయ్యాయి. ఈ దుర్ఘటనలో సజీవ సమాధి అయిన వారి సంఖ్య 2 వేలకు పెరిగినట్లు ఆ దేశం ఐక్యరాజ్యసమితికి (ఐరాస) తెలిపింది. ఆ దేశానికి చెందిన జాతీయ విపత్తు కేంద్రం ఐరాసకు లేఖ రాసింది. కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 2 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నది. అంతర్జాతీయ సాయం కావాలని ఆ దేశం ఐరాసను వేడుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా ప్రభుత్వం సోమవారం విమానం, ఇతర పరికరాలను సాయంగా పంపింది. కాగా, గతంలోనూ పాపువా న్యూ గునియాకు భారత్ ఆర్థికంగా అండగా నిలిచిన విషయం తెలిసిందే. 2018లో సంభవించిన భూకంపం, 2019, 2023లో అగ్నిపర్వత విస్ఫోటనాలతో సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏర్పడిన కష్టాలు, వినాశన సమయాల్లో భారతదేశం పాపువా న్యూ గినియాకు అండగా నిలిచింది. ఈ మేరకు తన వంతు ఆర్థికంగా సాయం అందించింది.






పాన్ ఇండియాతోపాటు గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు వస్తోన్న టాలీవుడ్ మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ సుకుమార్ డైరెక్షన్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేయబోతుంది. కాగా ఈ మూవీ నుంచి సూసేకి అగ్గిరవ్వ మాదిరే ఉంటాడే నా సామి అంటూ సాగే కపుల్ సాంగ్ రాబోతుందని రష్మిక మందన్నాతో మేకర్స్ ఓ వీడియో షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సాంగ్ లుక్ విడుదల చేశారు. బన్నీ బ్లాక్ డ్రెస్‌లో కనిపిస్తుంటే.. రష్మిక బ్లాక్ ప్యాంట్ టీ షర్ట్‌లో వోణీ వేసుకొని కనిపిస్తోంది. సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబట్టడం ఖాయమని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కాగా ఈ పాటను తన మ్యాజికల్ వాయిస్‌తో మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేసే పాపులర్ సింగర్ శ్రేయాఘోషల్ పాడింది.

## కలర్‌ఫుల్‌గా పుష్ప ది రూల్ సూసేకి సాంగ్ లుక్

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, బెంగాలీ భాషలన్నింటిలో శ్రేయా ఘోషల్ పాడటం విశేషం. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. (తెలుగు) అంటూ సాగే ఈ పాట మే 29న విడుదల కానుంది. ఈ చిత్రంలో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే మ్యూజికల్ ప్రమోషన్స్‌ను షురూ చేశారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## వ్యవస్థ రక్షణ కోసం

ఆర్.ఎక్స్. 100, మంగళవారం వంటి చిత్రాలతో యువతరానికి చేరువైంది కథానాయిక పాయల్‌రాజ్‌పుత్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రక్షణ' జూన్ 7న ప్రేక్షకుల ముందుకురానుంది. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో ప్రణదీప్ ఠాకూర్ తెరకెక్కిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'ఇదొక క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మిస్టరీ డ్రామా. పాయల్‌రాజ్‌పుత్ పోలీసాఫీసర్ పాత్రలో కనిపిస్తుంది. ఒక పోలీస్ అధికారి జీవితంలో జరిగిన సంఘటనల స్ఫూర్తితో ఈ కథ రాసుకున్నా. సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది' అన్నారు. రోషన్, మానస్, రాజీవ్ కనకాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అనిల్ భండారి, సంగీతం: మహతిసాగర్, దర్శకత్వం: ప్రణదీప్ ఠాకూర్.

## శర్వానంద్ మనమే వెడ్డింగ్ సాంగ్ లాంఛ్ టైం ఫిక్స్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. %బాష్ఘుతీఘు% 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు డైరెక్షన్‌లో 37 చేస్తున్నాడు.

## శోభనలా కళ్లతో అభినయించా

'ఇందులో నా పాత్రపేరు బుజ్జి. డబ్బున్న కుటుంబానికి చెందిన పల్లెటూరి అమ్మాయిని. ఇది 90ల్లో జరిగే కథ కావడంతో అప్పటి అమ్మాయిల్లో ఉండే అందం, సౌమ్యగుణంతోపాటు మానసిక ధృఢత్వం నా పాత్రలో ఉంటుంది. ఒక అమ్మాయిలో వుండే భావోద్వేగాలన్నీ నా పాత్రలో ఉంటాయి.' అని నేహా శెట్టి అన్నారు. విశ్వక్‌సేన్ హీరోగా రూపొందిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలో నేహా శెట్టి ఓ కథానాయిక. కృష్ణచైతన్య దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూర్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా నేహా విలేకరులతో ముచ్చటించింది. 'రత్న, రత్నమాల, బుజ్జి.. ఈ మూడు పాత్రల చుట్టూ ఈ కథ నడుస్తుంది. ఇదొక జీవితం. ఇందులో యాక్షన్‌తోపాటు రొమాన్స్, కామెడీ, డ్రామా అన్నీ ఉంటాయి.' అని చెప్పింది నేహా శెట్టి. ఇంకా మాట్లాడుతూ 'ఇందులో నా చీరకట్టు, జుత్తు, కళ్ల కాటుక.. ఇలా ప్రతి దానిపై డైరెక్టర్ ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. నాటి నాయిక శోభన గారిని రిఫరెన్స్‌గా చూపించారు. అప్పటి నటీమణుల అభినయాన్ని తెలుసుకొని, దానికి తగ్గట్టుగా కళ్లతోనే అభినయించా. ఇప్పటివరకూ మోడ్రన్ పాత్రలే చేసిన నాకు బుజ్జి ఓ ప్రత్యేకమైన పాత్ర.' అని నేహా చెప్పింది. విశ్వక్‌సేన్, అంజలిలతో నటించడం ఓ గొప్ప అనుభూతి అని, వారిద్దరూ తనకు మంచి స్నేహితులైపోయారని ఆమె తెలిపింది.








## కల్ట్ డైరెక్టర్‌తో కమిటయ్యాడా?

కొన్ని కాంబినేషన్లు అనుకుంటేనే అభిమానుల్లో వైబ్రేషన్లు మొదలవుతాయి. అలాంటి వార్తే ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. తమిళ దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో రామ్‌చరణ్.. ఇది సింపుల్‌గా ఈ వార్త సారాంశం. వెట్రిమారన్ అనగానే.. ఆడుకాలం, విసారణై, వడాచెన్నై, అసురన్, విడుతలై 1 సినిమాలు గుర్తొస్తాయి. సామాజిక సమస్యలోని తీవ్రతను కఠినంగా, నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా తెరపై ఆవిష్కరించడం వెట్రిమారన్ శైలి. ఆయన తీసిన సినిమాలన్నీ అలాగే ఉంటాయి. అందులో పాత్రలే కనిపిస్తాయి తప్ప, స్టార్లు కనిపించరు. అలాంటి దర్శకుడు రామ్‌చరణ్‌తో సినిమా చేస్తున్నాడంటే, ఆ కథ ఎలా ఉంటుంది? అనే ఊహే రోమాంఛితం చేస్తుంది. నేరుగా తెలుగు సినిమా చేయాలనే కోరిక వెట్రిమారన్‌లో ఎప్పటినుంచో ఉంది. గతంలో తారక్‌కి కథ కూడా చెప్పారాయన. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ వర్కవుట్ కాలేదు. అయితే.. రీసెంట్‌గా రామ్‌చరణ్‌కు ఓ కల్ట్ సబ్జెక్ట్ వినిపించారట వెట్రిమారన్. చరణ్‌కు కూడా కథ బాగా నచ్చిందని తెలుస్తున్నది. ప్రస్తుతం శంకర్ 'గేమ్‌చేంజర్', బుచ్చిబాబు సాన సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు చరణ్. ఈ సినిమాల తర్వాత రామ్‌చరణ్ చేసే సినిమా ఇదే అవుతుందనే వార్త బలంగా వినిసిస్తున్నది.



# క్రీడాధాత్రి

29-05-2024 బుధవారం

టీమ్ ఇండియా పురుషుల క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్ పదవి కోసం బీసీసీఐ ఇటీవలే దరఖాస్తులను ఆహ్వానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రధాన కోచ్ బాధ్యతలను రాహుల్ ద్రావిడ్ నిర్వర్తిస్తున్నాడు. అయితే జూన్ చివరి నాటికి అతని పదవీకాలం ముగియనున్నది. అమెరికాలో జరిగే టీ20 వరల్డ్‌కప్ అతనికి చివరి టోర్నీ కానున్నది. దీంతో హెడ్ కోచ్ పదవి కోసం బీసీసీఐ జారీ చేసిన దరఖాస్తు గడువు కూడా మే 27తో ముగిసింది. ఈ నేపథ్యంలో గడువు ముగిసే సరికి హెడ్ కోచ్ పదవి కోసం సుమారు 3 వేల దరఖాస్తులు వచ్చినట్లు తెలిసింది. అయితే వాటిలో భారీ సంఖ్యలో నకిలీ దరఖాస్తులు ఉన్నాయి. కొందరు ఆకతాయిలు ఏకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా సహా క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్, బాలీవుడ్ స్టార్ నటుడు షారుక్ ఖాన్ సహా పలువురి పేర్లతో ఫేక్ అప్లికేషన్లు పంపారు. ఇప్పటి వరకూ అందిన దరఖాస్తుల్లో చాలా వరకూ మాజీ క్రికెటర్లు, ప్రముఖుల పేర్లే ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బీసీసీఐ ఇప్పుడు ఫేక్ అప్లికేషన్లను ఏరివేసే పనిలో పడింది. మరోవైపు సెలక్షన్ ప్రక్రియలో అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూలు ఉంటాయి. ఆ తర్వాత అభ్యర్థుల షార్ట్‌లిస్ట్ చేస్తారు. కొత్తగా ఎంపికైన హెడ్ కోచ్ జూలై ఒకటో తేదీ నుంచి బాధ్యతలను చేపడతాడు. 2027, డిసెంబర్ 31వ తేదీ వరకు కొత్త కోచ్ తన బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. జూలైలో శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌తో కొత్త కోచ్ బాధ్యతలు మొదలవుతాయి. ఆ తర్వాత స్వదేశంలో బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో సిరీస్‌లు ఉంటాయి. ఇక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా వెళ్తారు. 2025లో పాకిస్థాన్‌లో చాంపియన్స్ ట్రోఫీ ఉంటుంది. ఆ తర్వాత ఏడాది ఇండియా, శ్రీలంక దేశాలు టీ20 వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. 2027లో సౌతాఫ్రికాలో జరగనున్న వన్డే వరల్డ్‌కప్‌కు కూడా కొత్త కోచే ఉంటాడు. కోహ్లీ, రోహిత్ కెరీర్‌లు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. కొత్త కోచ్ ఆ ఇద్దరి స్థానాలను ఫిక్స్ చేయాల్సిన బాధ్యతలను తీసుకోవాల్సి ఉంటుంది. మరోవైపు హెడ్ కోచ్ పదవి కోసం ఇప్పటికే పలువురు మాజీ క్రికెట్ దిగ్గజాల పేర్లు వినిపించిన విషయం తెలిసిందే. గౌతమ్ గంభీర్, ఆస్ట్రేలియా క్రికెటర్ రికీ పాంటింగ్ వంటి ప్రముఖుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

## టీమ్‌ఇండియా హెడ్ కోచ్ జాబ్.. మోదీ,











## అమెరికా టీ20 లీగ్‌కు 'ఏ' స్టేటస్.. ఇకపై ప్రతిదీ రికార్డే

టీ20 వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న అమెరికాకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శుభవార్త చెప్పింది. ఆ దేశం నిర్వహిస్తున్న మేజర్ లీగ్ క్రికెట్‌కు లిస్ట్ 'ఏ' స్టేటస్ ఇచ్చింది. తద్వారా ఎంఎల్‌సీకి అధికారికంగా టీ20 లీగ్ గుర్తింపు వచ్చేసింది. అంతేకాదు అసోసియేటెడ్ నేషన్స్‌కు చెందిన రెండో లీగ్‌గా ఎంఎల్‌సీ రికార్డులకెక్కింది. తకుముందు యూఏఈకి చెందిన ఇంటర్నేషనల్ లీగ్ టీ20కి ఐసీసీ ఏ స్టేటస్ కట్టబెట్టింది. ఐసీసీ తీసుకున్న ఈ నిర్ణయం అమెరికాలో క్రికెట్ ప్రమాణాలు మెరుగుపడేందుకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఏ స్టేటస్ రావడంతో ఇకపై మేజర్ లీగ్ క్రికెట్‌లో నమోదైన సెంచరీలు, అర్ధ శతకాలు బ్యాటర్ల ఖాతాలో చేరుతాయి. బౌలర్లు ఎన్ని వికెట్లు తీశారు? ఏ జట్టు రికార్డు స్కోర్ కొట్టింది? అనేది గణాంకాలుగా రికార్డవుతాయి. దాంతో, అమెరికా క్రికెట్ పెద్దలు ఐసీసీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఇది అమెరికా క్రికెట్‌కు మహర్దశ అని వాళ్లు అంటున్నారు. నిరుడు జరిగిన ఎంఎల్‌సీ తొలి సీజన్‌లో ఎంఐ న్యూయార్క్(%వీ× చీవష్ శీతీఎ%) జట్టు విజేతగా అవతరించింది. ఎంఎల్‌సీ రెండో సీజన్ జూలై 5 నుంచి ప్రారంభం కానుంది. 2025లో జరిగే ఈ సీజన్‌లో 34 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఎంఎల్‌షీ సీఈవో విజయ్ శ్రీనివాసన్ వెల్లడించాడు.









## నేటి నుంచి సింగపూర్ ఓపెన్. సింధు రెండేండ్ల నిరీక్షణ ముగిసేనా?

సింగపూర్, 'బ్యాడ్మింటన్ సూపర్' టోర్నీ టైటిల్ కోసం రెండేండ్లుగా ఎదురుచూస్తున్న డబుల్ ఒలింపియన్ పీవీ సింధు.. తనకు అచ్చొచ్చిన సింగపూర్ ఓపెన్‌లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. మంగళవారం నుంచి సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నీకి తెరలేవనున్న నేపథ్యంలో 2022లో ఇక్కడే విజేతగా నిలిచిన సింధు.. నాటి ప్రదర్శనను పునరావృతం చేయాలని భావిస్తోంది. ఏడాది తర్వాత 'సూపర్' సిరీస్ ఫైనల్ చేరిన సింధు.. మలేషియా మాస్టర్స్‌లో రన్నరప్‌తో సరిపెట్టుకుంది. పారిస్ ఒలింపిక్స్‌కు ముందు సింధుకు ఈ టోర్నీ చాలా కీలకం. రౌండ్‌లో భాగంగా బుధవారం ఆమె.. డానిష్ షట్లర్ లినెతో పోటీ పడనుంది. మహిళల విభాగంలో సింధుతో పాటు ఆకర్షి కశ్యప్, డబుల్స్‌లో అశ్విని-తనీషా బరిలో ఉన్నారు. పురుషుల సింగిల్స్ విభాగంలో లక్ష్యసేన్, ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్ సత్తాచాటాలని భావిస్తున్నారు. పురుషుల డబుల్స్‌లో స్టార్ షట్లర్లు సాత్విక్- చిరాగ్ స్వల్ప విరామం తర్వాత మళ్లీ కోర్టులోకి అడుగుపెట్టనున్నారు. ఇటీవలే థాయ్‌లాండ్ ఓపెన్ గెలిచి తిరిగి ప్రపంచ నంబర్‌వన్ స్థానం దక్కించుకున్న భారత ద్వయం ఇక్కడా మెరిసేందుకు సిద్ధమయ్యారు. విశ్వక్రీడలకు సన్నద్ధమవుతున్న భారత షట్లర్లకు సింగపూర్ ఓపెన్ మంచి సన్నాహకంగా మారనుంది.



## నాలుగు దేశాల్లో టాప్ స్కోరర్.. చరిత్ర సృష్టించిన ఫుట్‌బాల్ మాంత్రికుడు

ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో అరుదైన ఘనత సాధించాడు. సౌదీ ప్రో లీగ్స్‌లో టాప్ గోల్ స్కోరర్‌గా రికార్డు సృష్టించాడు. అల్ నస్రీ క్లబ్‌కు ఆడుతున్న రొనాల్డో మే 27న అల్ ఇతిహద్ జట్టుపై రెండు గోల్స్ కొట్టాడు. దాంతో, సౌదీ ప్రో లీగ్ ఒకే సీజన్‌లో అత్యధిక గోల్స్ బాదిన ఫుట్‌బాలర్‌గా చరిత్రపుటల్లోకెక్కాడు. ఈ సీజన్‌లో ఈ ఫార్వర్డ్ ప్లేయర్ రికార్డు స్థాయిలో 35 సార్లు బంతిని గోల్‌పోస్ట్‌లోకి పంపాడు. తద్వారా 34 గోల్స్‌తో అబ్దెరజాక్ హమ్మదిల్లా పేరిట ఉన్న రికార్డును రొనాల్డో బద్ధలు కొట్టేశాడు. అంతేకాదు నాలుగు దేశాల్లోని లీగ్స్‌లో అత్యధిక గోల్స్ కొట్టిన ఏకైక ఆటగాడిగా 39 ఏండ్ల మరో రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. పోర్చుగల్ కెప్టెన్ అయిన రొనాల్డో ఇంతకుముందు ప్రీమియర్ లీగ్ లా లిగా సెరీ ఏ తరఫున అత్యధిక గోల్స్ వీరుడిగా నిలిచాడు.

### మరో 7 గోల్స్ సాధిస్తే..

ప్రపంచంలోని మేటి ఫుట్‌బాలర్లలో ఒకడైన రొనాల్డో 2022 ఫిఫా వరల్డ్ కప్ తర్వాత అల్ నస్రీ క్లబ్‌కు మారాడు. అప్పటి నుంచి ఆ క్లబ్ రాతే మారిపోయింది. సౌదీ ప్రో లీగ్‌లో రొనాల్డో కెప్టెన్సీలో ఆడిన అల్ నస్రీ క్లబ్ విజయాల బాట పట్టింది. తాజాగా ఒకే సీజన్‌లో 35 గోల్స్‌తో రొనాల్డో చరిత్రను తిరగరాశాడు. ప్రస్తుతం ఈ ఫుట్‌బాల్ మాంత్రికుడి ఖాతాలో 893 గోల్స్ ఉన్నాయి. మరో 7 గోల్స్ కనుక సాధిస్తే.. కెరీర్‌లో 900 గోల్స్ సాధించిన ఏకైక ఫుట్‌బాలర్‌గా రొనాల్డో రికార్డు సృష్టిస్తాడు.

# రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు

- తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు
- తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం
- రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేంవత్ రెడ్డి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధికారులు చూసుకుంటు న్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు. కాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ అవతరణ దినోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి ఆహ్వానం పంపించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ కేసుపై ఇంకా ఎలాంటి రివ్యూ చేయలేదన్నారు. ఇటు మేడిగడ్డపై జ్యుడీషియల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు చర్చించేది ఉందని చెప్పారు. కాళేశ్వరం కరెంటు బిల్లులు అన్ని సముద్రం లో వదిలిన నీళ్లల్లాంటివని విమర్శించారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని చెప్పారు.తెలంగాణ లో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆత్మ, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా రాష్ట్ర అధికారిక చిహ్నం తయారవు తోందన్నారు. అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను ఆయన పరిశీలించారు. తుది నమూనా ఎలా రావాలన్న అంశంపై సూచనలు చేశారు.

# ఆహ్వానాన్ని సోనియా మన్నించారు

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన నేతగా సోనియా గాంధీని ఆహ్వానించిన రెవంత్



**ఢిల్లీ,నేటిధాత్రి:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరసగా రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గత ఎన్నికల్లో మాత్రం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తొలిసారి అధికారం చేపట్టింది. ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ కీ రోల్ పోషించారని కాంగ్రెస్ నేతలు చెబుతుంటారు. దాంతో ఆవిర్భావ వేడుకలకు రావాలని సోనియా గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

**వెయిటింగ్**

'తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన నేతగా సోనియా గాంధీని ఆహ్వానించా. సోనియా గాంధీ రాక కోసం కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. మా ఆహ్వానాన్ని మన్నించి రాష్ట్రానికి వచ్చేందుకు సోనియా గాంధీ అంగీకరించారు. మా అందరి తరపున సోనియాగాంధీకి కృతజ్ఞతలు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన ఉద్యమకారులు అందరినీ వేడుకలకు ఆహ్వానిస్తున్నాం. ఆ జాబితాను రూపొందించాల్సిందిగా కోదండ రామ్‌కు బాధ్యతలు అప్పగించాం. ఉద్యమకారులకు సముచిత గౌరవం దక్కుతుంది. ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మొదటి ఆవిర్భావ వేడుకలు ఇవి అని' రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**బీజేపీపై విమర్శలు**

'తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రజలకు పండుగ రోజు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రధాని మోదీకి పాకిస్థాన్ గుర్తు వస్తుంది. పాకిస్థాన్ ప్రధాని పుట్టినరోజు వేడుకలకు ఎవరు వెళ్లారు..? మోదీ పాక్ ప్రధానిని కౌగిలించుకున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేయడం, రాజ్యాంగాన్ని మార్చడం అంశాలను లేవనెత్తితే బీజేపీకి పాకిస్థాన్ గుర్తుకొస్తుంది. పదేళ్ల దేశ పురోగతిని బీజేపీ విడుదల చేయాలి. పదేళ్ల పాలన, వైఫల్యాలను కప్పించుకునేందుకు గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. డిపాజిట్లు రాని చోట మెజారిటీ సీట్లు వస్తాయని బీజేపీ గొప్పగా చెబుతుంది. మోదీ గ్యారెంటీ వారంటీ ఫినిష్ అయ్యింది. బీజేపీ మాటలు వినేందుకు దేశ ప్రజలు సిద్ధంగా లేరు. ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. దేశ ప్రజలు బీజేపీని గద్దె దించాలని నిర్ణయం తీసుకున్నారు అని' సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు
- బాకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి పుష్పాంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరి, జూనియర్ ఎన్టీఆర్, సహా ఇతర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నమస్సులర్పించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. తెలుగువారి ఘనకీర్తి.. తెలుగువారికి స్ఫూర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని రామకృష్ణ పేర్కొన్నారు. దాతల సాయంతో తిరుమలలో నిత్య అన్నదానానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాలను మార్చిన నేత ఎన్టీఆర్ అని కీర్తించారు.
రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని దుగ్గుబాటు పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని.. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు వెళతామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద రఘురామకృష్ణం రాజు నివాళులర్పించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ విజయం సాధించబోతోందన్నారు. ఏడు రోజుల్లో ఏపీలో టీడీపీ అధికారం చేపట్టబోతోందన్నారు. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి తాను ఎన్టీఆర్ అభిమానిని అని అన్నారు. 1991లో ఎన్టీఆర్‌ను కలసిన సందర్భం తన జీవితంలో మధురమైన క్షణాలు అని రఘురామ పేర్కొన్నారు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది అతిపెద్ద స్థాయి అని.. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం తనకుందన్నారు. అంబేద్కర్, పూలే మాదిరి..ఎన్టీఆర్ జయంతిని కూడా రెండు రాష్ట్రాలప్రభుత్వాలు అధికారికంగా



నిర్వహించాలని రఘురామ డిమాండ్ చేశారు. టీడీపీ నేత కంభంపాటి రామ్మోహనరావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. జూన్ 4న ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చాక తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉండేలా చూస్తామన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి కంభంపాటి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ 101 జయంతి సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఎర్రబెల్లి దయాకర్రావు, కాట్రగడ్డ ప్రసూన, బక్కిన నరసింహులు తదితరులు నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌ను గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఎన్టీఆర్‌కు కేంద్రం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ తనకు దైవ సమానులు అని.. తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన నాయకుడు అని అన్నారు. తాను మెదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకినని.. 25 ఏళ్ళ వయస్సుకే తనకు ఎన్టీఆర్ వరంగల్ జిల్లా పార్టీ పదవి ఇచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే 26 ఏళ్ళకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని ఎర్రబెల్లి చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణం అని.. పెన్షన్లు, కిలో రెండు రూపాయల బియ్యం పరిచయం చేశారని కీర్తించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు

## మూడ్రోజుల వేడుకలకు కేసీఆర్ ఆదేశాలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ఆదేశాలతో మూడురోజులు వివిధ కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మూడురోజుల కార్యక్రమాలను పార్టీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న తెలంగాణభవన్‌లో నిర్వహించే ముఖ్య కార్యక్రమానికి కేసీఆర్ హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకోనున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకో నున్నారు. దశాబ్దకాలంపాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా కార్యకర్తలు, పార్టీ అందించే సూచనలను అనుసరించి ముగింపు వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూన్ 1న వనివారం గన్‌పార్ అమరవీరుల స్థూపం నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న అమరజ్యోతి వరకు రాత్రి 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పిస్తారు. జూన్ 2 ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించి దశాబ్ది కాలం గడుస్తున్న నేపథ్యంలో ముగింపు వేడుకల సభను పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహిస్తారు. అదేరోజు హైదరాబాద్‌లో పలు దవాఖానాలు, అనాథ శరణాలయాల్లో పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, మిఠాయిలు పంపిణీ చేస్తారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, జాతీయ జెండాను ఎగరవేస్తారు. ఆయా జిల్లాల్లోని దవాఖానలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడికక్కడ పాల్గొనాలని సూచించారు.

# పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన



**ఆదిలాబాద్,నేటిధాత్రి:**
విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపుల మందు క్యూలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు.
అదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి-2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపులు కాస్తున్నారు. మంగళ వారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్‌లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు పంపిణీ కేంద్రాలకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. అన్నదాతలపై పోలీసులు లాఠీచార్జీ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద జీలుగు, జనుము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు వెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనాలు అవసరం ఉంటుందని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

**ఖమ్మం,నేటిధాత్రి:**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్టాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.




# గెలుపు తథ్యం

## ఓట్లేసిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం,నేటిధాత్రి:**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలవడం తథ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలించి,విశ్లేషణ చేస్తే పట్టభద్రులైన ఓటర్లు విద్యాధికుడు,గుణవంతుడు,మంచి వక్త,పోరాట పటిమ కలిగిన రాకేష్ రెడ్డినే సరైన అభ్యర్థి, నాయకుడని భావించారన్నారు.ఆయన భారీ ఓట్ల మెజారిటీతో గెలుస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ, రాకేష్ రెడ్డి గెలుపునకు మండుటెండను సైతం ఖాతరు చేయకుండా ప్రచారం చేసిన, కష్టించి పనిచేసిన బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ఓట్లేసిన పట్టభద్రులకు ఎంపీ వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపు మేరకు తమతో పాటు గులాబీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు.కేసీఆర్ గారు అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించడమే కాక అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, ఉప్పల వెంకటరమణ,బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం టెండర్ల రద్దు

- విపక్షాల పోరుతోనే రద్దు నిర్ణయం
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కావాలనే టెండర్లలో ఎక్కువ ధరలు కోట్ చేశారని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. టెండర్లు కావాలనే వేశారని, ఆరోపణలు రావడంతో రద్దుచేశారని అన్నారు. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలించింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం జరుగుతున్నదంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆరోపించారు. ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వెల్లువెత్తడం, ప్రజల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్ అయినట్టు తెలిసింది. వెంటనే సన్నబియ్యం కొనుగోలు టెండర్లను రద్దు చేయాలని అదేశించినట్టు సమాచారం. దీంతో అధికారులు టెండర్లను రద్దు చేశారు.
అందుబాటులో ఉన్న ధాన్యం అమ్మేసి, బియ్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపించాయి. దీంతోపాటు ధాన్యం టెండర్లలో పాల్గొని టెండర్ దక్కించుకున్న సంస్థలే బియ్యం టెండర్లలో పాల్గొనడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు

ఢిల్లీ ,నేటిధాత్రి:
ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్‌ను కోరారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కవిత తరపున న్యాయవాది వానదలు వినిపిస్తూ.. విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలకు ఆమె సహకారం అందిస్తున్నారన్నారు. అయితే, కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఈడీ, సీబీఐ వాదనలు వినిపించాయి. బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని పేర్కొన్నాయి.ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అక్రమ సొమ్ము నేరుగా కవితకు చేరిందని ఈడీ వాదించింది. కేసులో కవిత కీలక పాత్రధారి అని.. ఇందుకు వాట్సాప్ చాట్, ఇతర ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. కవిత తరపున న్యాయవాది నితీష్ రాణా కౌంటర్ వాదనలు వినిపించారు. కేసులో బుచ్చిబాబును నిందితుడిగా చేర్చకపోవడం.. అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బుచ్చిబాబు స్టేట్‌మెంట్లు కోర్టు పట్టించుకోవద్దని.. ఆగస్టు 2023 తర్వాత ఎలాంటి కొత్త సాక్ష్యాలు ఈడీ చూపించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాక్ష్యాల ధ్వంసం చేసిన సమయంలో ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.కవిత తన ఫోన్లు పని మనుషులకు ఇచ్చారని.. రూ.190 కోట్ల అక్రమ సొమ్ము చేరిందన్న ఈడీ వాదనలో నిజం లేదన్నారు. దీనిపై ఎలాంటి సాక్ష్యాలు ఈడీ చూపలేదన్నారు. కవిత అరెస్ట్ విషయంలో సీబీఐ చట్ట ప్రకారం నడుచుకోలేదని.. కవిత అరెస్ట్‌కు సీబీఐ కారణాలు చెప్పలేదని పేర్కొన్నారు. ఈడీ వాదనలు వినిపిస్తూ.. కవిత ఈడీకి ఇచ్చిన ఫోన్ల డేటాను ఫార్మాట్ చేసినట్టు ఫోరెన్సిక్ నివేదిక ఇచ్చిందని పేర్కొంది. సూర్యాస్తమయానికి ముందే కవితను అరెస్టు చేశామని.. ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదని.. గోప్యత హక్కును భంగపరచలేదని ఈడీ వాదించింది. ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు బెయిల్ పిటిషన్ నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది.

# రాజ్‌కోట్ అగ్నిప్రమాదంలో గేమింగ్ యజమాని అరెస్ట్

**రాజ్‌కోట్,నేటిధాత్రి:**
28 ప్రాణాలును బలిగొన్న గుజరాత్ లోని రాజ్ కోట్ టీఆర్ పీ గేమింగ్ జోన్ అగ్ని ప్రమాద ఘటనకు సంబంధించిన ప్రధాని నిందితుడు థవల్ కార్పొరేషన్ యజమాని థవల్ ఠక్కర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాదం తర్వాత పరారీలో ఉన్న నిందితుడు థవల్ ఠక్కర్ ను క్రైమ్ బ్రాంచి పోలీసులు, రాజ్ కోట్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేయగా..గేమింగ్ జోన్ యజమాని సహా ముగ్గురిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. మరోముగ్గురు పరారీలో ఉన్నారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్ కోర్టు అగ్నిప్రమాద కేసులో అరెస్టు అయిన ముగ్గురు వ్యక్తులకు 14 రోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఈ కేసులో థవల్ కార్పొరేషన్ యజమాని థవల్ ఠక్కర్, రేస్ వే ఎంటర్ ప్రైజెస్ అశోక్ సిన్హా జడేజా, కిరిత్ సిన్హ్ జడేజా, ప్రకాష్ చంద్ హిరాన్, యువరాజ్ సింగ్ సోలంకి, రాహుల్ రాథోడ్ నిందితులుగా ఉన్నారు. ఐపీసీ సెక్షన్లు 304,308, 337, 338, 114 ల కింద కేసులు నమోదు చేశారు. ఈ ఘటనలో ఏడుగురు అధికారులను కూడా సస్పెండ్ చేశారు. రాజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇద్దరు ఎస్‌ఐలు సహా ఏడుగురిని సస్పెండ్ చేశారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ఎ÷-లానింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ జైదీప్ చౌదరి, ఆర్ఎంసి అసిస్టెంట్ టౌన్ ఎ÷-లానర్ గౌతమ్ జోషి, రాజ్‌కోట్ రోడ్లు భవనాల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎంఆర్ సుమ, పరాస్ కొఠియా, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు వీఆర్ పటేల్, ఎన్ఐ రాథోడ్‌లు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆయా శాఖలు జారీ చేసిన ఉత్తర్వులు. ఖీఓఅ కలవాడ్ రోడ్గ్ ÷ర్ స్టేషన్ 'స్టేషన్ ఆఫీసర్' రోహిత్ విగోరాను సస్పెండ్ చేస్తూ ఖీఓఅ ఆ తర్వాత ఆదేశించింది. మే 25 సాయంత్రం రాజ్‌కోట్‌లోని నానా మా ప్రాంతంలోని టీఆర్‌పీ గేమ్ జోన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో చిన్నారులతో సహా 28 మంది సజీవదహనమయిన విష యం తెలిసిందే. అగ్ని ప్రమాదాన్ని మానవ నిర్మిత విపత్తుగా గుజరాత్ హైకోర్టు పేర్కొంది. పెట్రోల్గు, ÷బైర్‌ల్గు, ÷బైర్‌గ్లాస్ షీట్ల వంటి మండే పదార్థాల స్టాక్ నిల్వలు గేమ్ జోన్ నిల్వ ఉంచినట్లు హెచ్ సీ గుర్తించింది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. దీంతోపాటు కేంద్రం చనిపోయిన ప్రతి వ్యక్తి బంధువులకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999